## నర్సంపేటలో ఆవుకు సీమంతం


వరంగల్ జిల్లా నర్సంపేట మండలం దాసరిపల్లిలో ఒక ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పెండ్యాల సురేందర్, ఆయన భార్య తమ ఇంట్లో కుటుంబ సభ్యురాలిగా పెంచుకుంటున్న ఆవు గర్భం దాల్చడంతో బంధుమిత్రులను పిలిచి ఘనంగా సీమంతం నిర్వహించారు. సురేందర్ గోపాలమిత్రగా పనిచేస్తున్నారు. నాలుగేళ్ల క్రితం హనుమకొండలోని మహర్షి గోశాల నుంచి ఆయన ఒక ఆవుదూడను స్వీకరించారు.


# నిజం చెప్పుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక






సూర్యాపేట | ఆదివారం | 28-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:196 | పేజీలు: 4 | వెల: రూ.1/-

### దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ స్వదేశీ
## 4జీ నెట్‌వర్క్

- ఒడిశాలో లాంఛనంగా సేవలను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ
- టీసీఎస్, సీ-డాట్, తేజస్ నెట్‌వర్క్స్‌తో కలిసి పూర్తి దేశీయంగా రూపకల్పన
- 26,700 మారుమూల గ్రామాలకు అందనున్న హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు

న్యూఢీల్లీ,సెప్టెంబర్27,(నిజం చెప్పుతాం)

ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్వదేశీ 4జీ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చింది. శనివారం ఒడిశాలోని ఝార్సుగూడలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. పూర్తి భారతీయ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ 'భారత్ టెలికాం స్టాక్' నెట్‌వర్క్‌ను జాతికి అంకితం చేశారు.

## ఏపీ మండలిలో కాఫీ వివాదం

అమరావతి,సెప్టెంబర్27,(నిజం చెప్పుతాం)



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఇచ్చే కాఫీకి, మండలిలో ఇచ్చే కాఫీకి తేడా ఉంటోందని మండలి చైర్మన్ మోషేన్ రాజు ఆరోపించారు. రెండు చోట్ల ఒకే నాణ్యతతో ఆహార పదార్థాలు అందించాలని ఆయన కోరారు. కాఫీ, భోజనాల విషయంలో అసెంబ్లీకి,మండలికి వివక్ష చూపించడంపై వైసీపీ సభ్యులు ఆందోళన చేశారు. ఈ నేపథ్యంలో చైర్మన్ మోషెన్ రాజు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

### అవసరమైన స్కిల్స్
# యువతలో లేవు

### సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దు

**గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే**

- విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాలు అవసరమన్న ముఖ్యమంత్రి
- రాష్ట్రం వచ్చాక పదేళ్లు గడిచినా.. యువత ఆకాంక్షలు నెరవేరలేదు
- చదువు, సాంకేతిక నైపుణ్యం.. మన తలరాతను మారుస్తాయి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని భావించరాదని, ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ. 3.50 లక్షల వేతనం పొందుతున్న వారు ఉన్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మల్లేపల్లి ఐటీసీ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ను ఆయన ప్రారంభించారు.

హైదరాబాద్,సెప్టెంబర్27,(నిజం చెప్పుతాం)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాలు కూడా అవసరమని ఆయన నొక్కి చెప్పారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించడం కోసం టాటా టెక్నాలజీస్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి సహకారంతోనే ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. ఆటోమొబైల్ రంగంలో విస్తృత ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, కానీ పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలు యువతలో కొరవడ్డాయని ఆయన పేర్కొన్నారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగులు లభించడం లేదని పలు కంపెనీలు చెబుతున్నాయని అన్నారు. రూ. 2,400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు చేశామని, ఒక్కో కేంద్రంలో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారని తెలిపారు. ఈ కేంద్రాల్లో శిక్షణ పొందుతున్న వారందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కేంద్రాల్లో శిక్షణ పొందే విద్యార్థులకు ప్రతి నెల రూ. 2 వేల స్టైఫండ్ ఇచ్చే ఆలోచనలో ఉన్నామని తెలిపారు.



### ఉగ్రవాదం ఆపితేనే ఒప్పందం
## పునరుద్ధరణ

- ఐక్యరాజ్యసమితిలో కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించిన పాక్ ప్రధాని
- షెహబాజ్ షరీఫ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన భారత్
- పాకిస్థాన్‌ది ఉగ్రవాదాన్ని కీర్తించే విధానమంటూ ఫైర్

సెప్టెంబర్27,(నిజం చెప్పుతాం)

ఐక్యరాజ్యసమితి వేదికగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్రస్థాయిలో మండిపడింది. పాక్ ప్రధాని ప్రసంగం ఓ 'అసంబద్ధమైన నాటకం' అని, ఉగ్రవాదాన్ని కీర్తించడం వారి విదేశాంగ విధానంలో భాగమని భారత్ ఘాటుగా బదులిచ్చింది.శనివారం ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కశ్మీర్ అంశాన్ని, సింధు జలాల ఒప్పందాన్ని ప్రస్తావించారు.



### చెక్ బౌన్స్ కేసుల్లో
## కొత్త రూల్స్

- దేశవ్యాప్తంగా చెక్ బౌన్స్ కేసుల పరిష్కారానికి సుప్రీంకోర్టు కొత్త మార్గదర్శకాలు
- వాంగ్మూలానికి ముందే డబ్బు చెల్లిస్తే ఎలాంటి జరిమానా లేకుండానే కేసు కొట్టివేత

న్యూఢీల్లీ,సెప్టెంబర్27,(నిజం చెప్పుతాం)

దేశవ్యాప్తంగా కోర్టుల్లో పేరుకుపోయిన లక్షలాది చెక్ బౌన్స్ కేసుల సత్వర పరిష్కారం కోసం సుప్రీంకోర్టు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. నిందితులు చెక్ మొత్తాన్ని చెల్లించడం ద్వారా కేసులను వివిధ దశల్లో ముగించుకునేందుకు వీలుగా, జరిమానాలతో కూడిన ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించింది. జస్టిస్ మన్మోహన్, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ మేరకు ఆదేశాలు వెలువరించింది.

### రాష్ట్రంలో ప్రతీ వర్గానికీ
## ప్రభుత్వం బాకీపడింది

**ఇంటింటికీ బాకీ కార్డు పంపిస్తాం.. మాజీ మంత్రి కేటీఆర్**

- తెలంగాణ భవన్ లో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల
- ఎన్నికల ముందు రజనీకాంత్ లా.. ఎన్నికలయ్యాక గజనీకాంత్ లా మారిపోయాడు




హైదరాబాద్,సెప్టెంబర్27,(నిజం చెప్పుతాం)

తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని, ఏ వర్గానికి ఎంతెంత బాకీ పడిందనే వివరాలను చాటిచెప్పేందుకే బాకీ కార్డును తీసుకొచ్చామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్ లో కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీసి తమ బాకీని వసూలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్డును తెలంగాణలోని ఇంటింటికీ చేరుస్తామని చెప్పారు. తమపై కేసులు నమోదు చేసినా సరే వెనుకాడబోమని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలందరికీ గుర్తుచేస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

### ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై
## స్పీకర్ ఫోకస్..

**వివరణ ఇచ్చిన 8 మంది ఎమ్మెల్యేల విచారణకు ముమ్మర కసరత్తు**

- విదేశీ పర్యటనకు ముందే విచారణ పూర్తి చేయాలని స్పీకర్ నిర్ణయం
- అక్టోబర్ 5వ తేదీలోగా ప్రక్రియ ముగించాలని భావన



హైదరాబాద్,సెప్టెంబర్27,(నిజం చెప్పుతాం)

బీఆర్ఎస్ పార్టీని వీడిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ స్పీకర్ ప్రసాద్ కుమార్ విచారణను వేగవంతం చేశారు. తన విదేశీ పర్యటనకు ముందే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన భావిస్తుండటం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్ మేరకు, పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల విషయంలో విచారణ చేపట్టేందుకు స్పీకర్ కార్యాలయం సిద్ధమైంది. నోటీసులు అందుకున్న వారిలో 8 మంది ఎమ్మెల్యేలు వివరణ ఇవ్వడంతో, వారి విచారణను అక్టోబర్ 5వ తేదీలోగా ముగించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ అక్టోబర్ 6 నుంచి 23 వరకు కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సదస్సు కోసం బార్బడోస్ వెళ్లనున్నారు.



### హైదరాబాద్‌లో హైడ్రా
## సూపర్ సక్సెస్

- 14 నెలల్లోనే హైడ్రా అద్భుత పనితీరు
- రూ.50 వేల కోట్ల విలువైన 923 ఎకరాల భూముల స్వాధీనం

హైదరాబాద్,సెప్టెంబర్27,(నిజం చెప్పుతాం)

ఒకప్పుడు తీవ్ర విమర్శలు, ఆరోపణలు ఎదుర్కొన్న 'హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ' (హైడ్రా) ఇప్పుడు అదే ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటోంది. కేవలం 14 నెలల కాలంలోనే ప్రభుత్వానికి చెందిన సుమారు రూ.50 వేల కోట్ల విలువైన 923 ఎకరాల భూములను కబ్జాదారుల చెర నుంచి విడిపించి తన సత్తా చాటింది. దీంతో, మొదట్లో హైడ్రాను వ్యతిరేకించిన వారే ఇప్పుడు దాని పనితీరుకు జేజేలు పలుకుతున్నారు.

## హైదరాబాద్‌లో మూసీ బీభత్సం

- భారీ వర్షాలతో హైదరాబాద్ నగరం అతలాకుతలం
- ఉగ్రరూపం దాల్చిన మూసీ నది, ఎంజీబీఎస్‌లోకి వరద
- బస్టాండ్‌లో చిక్కుకుపోయిన వందలాది మంది ప్రయాణికులు
- అర్ధరాత్రి పరిస్థితిని సమీక్షించి ఆదేశాలిచ్చిన సీఎం రేవంత్

హైదరాబాద్,సెప్టెంబర్27,(నిజం చెప్పుతాం)



హైదరాబాద్ మహానగరాన్ని భారీ వర్షాలు ముంచెత్తాయి. శుక్రవారం రాత్రి కురిసిన కుండపోత వానకు నగరం అస్తవ్యస్తంగా మారింది. ముఖ్యంగా జంట జలాశయాల గేట్లు ఎత్తడంతో ఉగ్రరూపం దాల్చిన మూసీ నది, ఎంజీబీఎస్ బస్టాండ్‌ను ముంచెత్తడంతో వందలాది మంది ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.

## ఏపీ, తెలంగాణలో దంచికొట్టనున్న వానలు

**- తీరం దాటిన వాయుగుండం**

హైదరాబాద్,సెప్టెంబర్27,(నిజం చెప్పుతాం)



బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీరం దాటడం, దానికి తోడు ద్రోణి కూడా కొనసాగుతుండటంతో తెలుగు రాష్ట్రాల్లో రానున్న రెండు రోజుల పాటు వర్షాలు దంచికొట్టనున్నాయి. ఈ మేరకు వాతావరణ శాఖ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది.

# జూలూరు-రుద్రవెల్లి మూసీ ఉగ్రరూపం రాకపోకలు బంద్

భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్27:(నిజం చెపుతాం) హైదరాబాద్ లో కురుస్తున్న భారీ వర్షాలకుమూసీనది ఉద్ధృతంగా ప్రవహిస్తుంది. కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జూలూరు-రుద్రవెల్లి వద్ద మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. లో-లెవల్ వంతెన పైనుంచి వరద ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఏదైనా ప్రమాదం జరగకుండా ఉండేందుకు వంతెనకు ఇరువైపులా బారికేడ్లను ఏర్పాటు చేసి,పోచంపల్లి-బీబీనగర్ మధ్య రాకపోకలను పూర్తిగా నిలిపివేశారులో-లెవెల్ మూసీ నదిపై నిర్మాణ వంతెన పనులు గత ప్రభుత్వాలు, మారినా ముందుకు సాగడం లేదు. కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయిపోయింది. అయినా కూడా జులూరు-రుద్రవెల్లి బ్రిడ్జి, నిర్మాణ వంతెన పనులు పట్టించుకునేవాడు లేదు.ఈ వర్షకాలంలో పోచంపల్లి మండల ప్రజలకి అటు బీబీనగర్,




ఘట్కేసర్, ఉప్పల్, బోనగిరి నుంచి వచ్చే ప్రజలకి ఎంతో ఇబ్బంది. ఈ మూసీనదికి వరదలు వచ్చిన, ప్రతిసారి రాకపోకలు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వంతెన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జూలురు-రుద్రవెల్లి గ్రామస్తులు కోరుతున్నారు..

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్27:(నిజం చెపుతాం)తెలంగాణ తొలితరం ఉద్యమకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా, మున్సిపాలిటీ కేంద్రంలోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలమాలలు వేసేందుకు వివిధ పార్టీల నాయకులు, ప్రజలు కలిసి ఒక ఎత్తైన వేదికపైకి చేరుకున్నారు.ఈ వేదికపై నుండి బాపూజీ సేవలను, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన కృషిని వక్తలు కొనియాడారు.కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు, క్విట్ ఇండియా వంటి స్వాతంత్ర్య ఉద్యమాలలో, అలాగే 1969లో తొలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర వహించిన తీరును గుర్తుచేసుకున్నారు.



తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని, ఆయన ఆశయాలను యువతరం ముందుకు తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు,స్థానిక పద్మశాలి సంఘలనాయకులు,పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు..

# ఘనముగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

డిండి సెప్టెంబర్27:నిజం చెపుతాండిండి మండల ప్రజా పరిషత్ కార్యాలయములో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది నేడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు బాపూజీ సేవలను, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన కృషిని వక్తలు కొనియాడారు.కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు, క్విట్ ఇండియా వంటి స్వాతంత్ర్య ఉద్యమాలలో, అలాగే 1969లో తొలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర వహించిన తీరును గుర్తుచేసుకున్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని, ఆయన ఆశయాలను యువతరం ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ నవీన్



కుమార్, వివేక్ కుమార్, పొలం సురేష్, పీటర్, శివాజీ, అజయ్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల అధ్యక్షులు గణం అంజయ్య**

సంస్థాన్ నారాయణపురం,కొత్తగూడెం,సెప్టెంబర్27,(నిజం చెపుతాం):తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిస్తామని కాంగ్రెస్ పార్టీ ఓబిసి మండల అధ్యక్షులు ఘనం అంజయ్య పేర్కొన్నారు.కొత్తగూడెం గ్రామపంచాయతీలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలను ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించాలని సమాజంలో అన్ని వర్గాలకు సమాన రాజకీయ అవకాశాలు కావాలని కోరుకున్న మహోన్నత వ్యక్తి బాపూజీ అని కొనియాడారు.తొలి దశ మలిదశ తెలంగాణ పోరాటంలో బాపూజీ పాత్ర మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ జంగయ్య,మాజీ గ్రామ శాఖ రాచకొండ శ్రీనివాస్,బాలగోని పద్మయ్య,కొమ్ము మల్లేష్,బిఆర్ఎస్




పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకుపల్లి బీరయ్య,కోడూరు నరసింహ,కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలగోని మల్లేష్,చెరుకుపల్లి నరసింహ,ఆశా వర్కర్ నాగమణి,విలేజ్ సెక్రటరీ సంతోష్,మాజి ఉప సర్పంచ్ రాచకొండ లింగస్వామి,బాలగోని రవి గౌడ్,అనంతల రాములు,రాచకొండ యాదయ్య,కోడూరు రాములు,తదితరులు, పాల్గొన్నారు.

# ఫిర్యాదులు చేసినా పట్టించుకొని అధికారులు

**- సాయి గూడెం గ్రామంలో రహదారి సమస్య.**
**- నడవలేని స్థితిలో ప్రజలు.**

ఆలేరు సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం) ఆలేరు మండల పరిధిలోని సాయి గూడెం లో అంబేద్కర్ చౌరస్తా నుండి ట్రాన్స్ఫారం వరకు ఉన్న రహదారి ప్రస్తుతం పూర్తిగా దెబ్బతిని బురదమయంగా మారిపోయింది.వర్షం పడిన ప్రతిసారి రహదారిపై నీరు నిలిచిపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది.ప్రజలు ఆ రహదారిపై నడవడమే గాక,వాహనాలతో ప్రయాణించడం కూడా కష్టతరంగా మారింది.ప్రత్యేకంగా గ్రామంలో ఉన్న చర్చి వైపు వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ రోడ్డులో ప్రతినిత్యం వృద్ధులు,పిల్లలు,మహిళలు ఆ మార్గంలో రాకపోకలు చేస్తుంటారు.రహదారి దయనీయ స్థితిలో ఉండడంతో వారు జారిపడే ప్రమాదం,బురదలో కూరుకుపోయే ఆస్కారం ఎంతైనా లేక పోలేదు.గ్రామస్థులు పలుమార్లు ఈ సమస్య పై సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేశారు.అయితే అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర



అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా సమస్యను పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు అధికారుల పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ ప్రజలు ఈ సమస్యను పరిష్కరించడానికి అధికారులు తక్షణమే ముందుకు రావాలని కోరుతున్నారు.రహదారి మరమ్మతులు చేసి,వర్షపు నీరు సులభంగా పోయే విధంగా డ్రైనేజీ లేదా సైడ్ కాల్వలు ఏర్పాటు చేయాలనీ,చర్చి వైపు వెళ్లే ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా,నడక దారి కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమం.. పోస్టర్ ఆవిష్కరించిన కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రులతో కలిసి తెలంగాణ భవన్ లో 'కాంగ్రెస్ బాకీ కార్డు'() పోస్టర్ ను ఆవిష్కరించారు. అధికారం కోసం అడ్డమైన హామీలిచ్చి, గద్దెనెక్కిన తర్వాత వాటిని గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై బీఆర్ఎస్ పార్టీ సమరశంఖం పూరించింది. ఎన్నికల ముందు ఇచ్చిన గ్యారెంటీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తెలంగాణ రాష్ట్రంలోని ఏ వర్గానికి ఎంతెంత బాకీ పడిందో లెక్కలతో సహా ప్రజల ముందుంచేందుకు 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని మొదలు పెట్టింది. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ చేసిన మోసాలే నేడు ప్రజల చేతిలో పాశుపతాస్త్రాలుగా మారాయని పేర్కొన్నారు.

# కాకినాడలో నటి నేహాశెట్టి సందడి.

**- వెండి ఆభరణాల గోయాజ్ 17వ బ్రాంచ్ ప్రారంభించిన హీరోయిన్ నేహా శెట్టి.**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) సెప్టెంబర్ 27:- డిజె టిల్లు ఫేమ్ కథానాయిక నేహా శెట్టి, ప్రియాంక కాకినాడలో సందడి చేశారు. అతిపెద్ద లగ్జరీ వెండి ఆభరణాల సంస్థ గోయాజ్ తన 17వ బ్రాంచ్ ను వ్యాపార విస్తరణలో భాగంగా శనివారం కాకినాడలో ప్రారంభించారు.ఈసందర్భంగాహీరోయిన్ నేహా శెట్టి అభిమానులతో ముచ్చటించారు. వెండి మరియు వెండి మీద బంగారం జ్యువెలరీ కేటగిరీలో కొత్త నిర్వచనాన్ని సృష్టిస్తున్న గోయాజ్, వేగంగా దక్షిణాదిలో విస్తరిస్తోందన్నారు. ఆభరణాలు మగువలకి అలంకరణ, సంతోష%శీ% ఇస్తుందని, ఎప్పటికపుడు కొత్త డిజైన్లతో ఇపుడు కాకినాడ గోయాజ్ లో లభిస్తాయని అన్నారు.సంస్థ అదినేత రవి మాట్లాడుతూ గోయాజ్ వెండి ఆభరణాలు అన్నివర్గాల వారిని ఆకట్టుకుంటాయాని తెలిపారు.



అక్టోబర్ 5 వరకు ప్రారంభ ఆఫర్లు ఉంటాయన్నారు.

# శ్రీలంక సముద్ర జలాలలో పట్టుబడిన మత్స్యకారుల విడుదలకు కృషి చేసిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు

**- శాసనసభలో వనమాడి కొండబాబు**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) సెప్టెంబర్ 27:-నావిగేషన్ సిస్టం పనిచేయక పోవడంతో శ్రీలంక సముద్ర జలాలలో వెళ్లి పట్టుబడిన కాకినాడకు చెందిన మత్స్యకారుల విడుదలకు కృషి చేసిన కూటమి ప్రభుత్వానికి కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు శనివారం శాసనసభలో ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాకినాడకు చెందిన మత్స్యకారులు నావిగేషన్ సిస్టం పనిచేయకపోవడంతో భారతదేశ జలాల నుండి శ్రీలంక జలాల్లోకి వెళ్లి పట్టుబడి శ్రీలంక జైలులో 52 రోజుల పాటు నిర్బంధానికి గురైన నలుగురు మత్స్యకారులు సురక్షితంగా స్వదేశానికి చేరుకోవడానికి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి కృషితో నేడు శ్రీలంక జైలు విడుదలై స్వదేశానికి చేరుకోవడం జరిగిందని, నావిగేషన్ సిస్టం శ్రీలంక కోస్ట్ గార్డ్ సిబ్బందికి పట్టుబడిన కాకినాడకు చెందిన మత్స్యకారుల విషయం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి మరియు మంత్రివర్యులు అచ్చన్న నాయుడు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గారుతో మరియు



విదేశాంగ శాఖ మరియు కోస్ట్ గార్డ్ అధికారులతో సంప్రదించి, మత్స్యకారులు పంతాడి బ్రహ్మానందం, నూకరాజు, కోప్పడ శ్రీను, బుర్రయ్య, నాగేశ్వర్ రావు, విడుదలకు ఎనలేని కృషి చేయడం జరిగిందని, శ్రీలంక కోర్ట్ మత్స్యకారుల విడుదలకు ఆదేశించిన కొన్ని అనివార్య కారణాల వల్ల మత్స్యకారులు శ్రీలంక నుండి స్వదేశం చేరుకోవడానికి ఆలస్యం జరిగిందని, కాకినాడకు చెందిన మత్స్యకారులు మరియు బోటు రామేశ్వరం మీదగా సోమవారానికి కాకినాడకు చేరుకుంటారని, మత్స్యకారులు విడుదలకు కృషి చేసిన కూటమి ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు శాసనసభలో కొండబాబు పేర్కొన్నారు.

# ఆలేరు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ప్రారంభించిన బీర్ల అయిలయ్య





**- యువతకు ఉద్యోగావకాశాల దిశగా మరో ముందడుగు.**

ఆలేరు సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.ముందుగా ఎమ్మెల్యే అయిలయ్య రిబ్బన్ కట్ చేసి సెంటర్‌ను ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని,విద్యార్థులు ప్రదర్శించిన వివిధ టెక్నాలజీ స్టాల్స్‌ను సందర్శించారు.ఆధునిక పరికరాలను పరిశీలించి,విద్యార్థులు ప్రదర్శించిన మోడల్స్‌ను అభినందించారు.తరువాత పూజా కార్యక్రమంలో పాల్గొని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్‌లో భాగంగా రాష్ట్రంలోని ప్రతి ఐ.టి.ఐ ని ఆధునిక టెక్నాలజీ సెంటర్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు.ఈ ప్రాజెక్టు ద్వారా విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించబడుతుంది.దీని వలన నైపుణ్యం పెరిగి,నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయి.ఆధునిక టెక్నాలజీ పరిజ్ఞానం ఉన్నప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలు మన యువత ముందుకు వస్తాయి అని అన్నారు.ఈ సెంటర్ స్థాపనలో భాగంగా సహకరిస్తున్న టాటా టెక్నాలజీ సంస్థకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సంస్థ ఆధునిక పరికరాలు,శిక్షణా సదుపాయాలు అందించడం వలన విద్యార్థులు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాన్ని త్వరగా సంపాదించగలరని ఆయన పేర్కొన్నారు.ఆలేరు నియోజకవర్గంలోని యువత,నిరుద్యోగులకు ఈ సెంటర్ ఎంతో ఉపయోగకరమని ఆయన తెలిపారు.ఆధునిక టెక్నాలజీలలో శిక్షణ పొందిన విద్యార్థులు రాష్ట్ర,దేశీయ పరిశ్రమలలో మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా ఉద్యోగాలు పొందగలరని విశ్వాసం వ్యక్తం చేశారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.భవిష్యత్తులో సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ఉన్న వృత్తులు,ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయి.అందుకే ఈ సెంటర్లు సమాజ ప్రగతికి మార్గదర్శకాలు అవుతాయి అని ఆయన అన్నారు.ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపాల్ బి.హరికృష్ణ మాట్లాడుతూ ఏ.టి.సి లో విద్యార్థులు శిక్షణ కోర్సులను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు,రాష్ట్ర మహిళా కో-ఆపరేటివ్ అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య రెడ్డి,టి.పీ.ఐ.సి.సి.సి.ఐ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి,ఆలేరు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ.ఏజాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,విద్యార్థులు,తల్లిదండ్రులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కుల నిర్మూలన ఆచరణాత్మక సదస్సు

ఆలేరు సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం) ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సత్యశోధక్ సమాజ్ 153వ వార్షికోత్సవం సందర్భంగా కుల నిర్మూలన ఆచరణాత్మక సదస్సు నిర్వహించబడింది.ఈ సదస్సుకు ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజ్ అధ్యక్షత వహించారు.అఖిలభారత రైతుకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ ద్వారా అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి,ఐక్యతకు మద్దతు లభించిందని కొనియాడారు.మహిళలకు విద్య అందించడం కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషిని కూడా ప్రశంసించారు.బిక్షపతి ప్రస్తుత ప్రభుత్వాలు కులాల మధ్య విభేదాలు సృష్టిస్తున్నాయని,సమాజంలో చట్టబద్ధమైన ఐక్యత కోసం ప్రజలు సంఘటితంగా ఉద్యమించాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టి యు జిల్లా



నాయకులు,ఏఐకేఎంఎస్,మహిళా సంఘం,పిడిఎస్‌యు,సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ నేతలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఏ.టి.సి నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలి..

రామగుండం సెప్టెంబర్ 27,(నిజం న్యూస్) ఏ.టి.సి నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.శనివారం పెద్దపెల్లి ఐటిఐ కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన,ఆధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ,2324 కోట్లు పైగా ఖర్చు చేసి ప్రజా ప్రభుత్వం 65 ఐటిఐ సెంటర్ లను ఆధునాతన సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేస్తున్నామని అన్నారు.ఏ.టి.సి నందు నైపుణ్య శిక్షణ పొందిన పిల్లలకు కనీసం 20 వేల రూపాయల ప్రారంభ వేత్తనంతో ఉపాధి లభించేలా అనేక కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని అన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు విద్యార్థులకు అందించేందుకు టాటా సంస్థ సహకారంతో వివిధ కోర్సులు ఏ.టి.సి లో విద్యార్థులకు నేర్పిస్తున్నామని అన్నారు.మన జిల్లాలో ఏ.టి.సి లో 250 పైగా విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. పెద్దపల్లి లలో ఐటిఐ ఏర్పడి 65 సంవత్సరాలు దాటిందని,ఇక్కడ కోర్సులు చేసిన అభ్యర్థులు సింగరేణి లో కూడా అనేక అవకాశాలు పొందారని అన్నారు.ప్రస్తుత ఏ.టి.సి సెంటర్



ద్వారా అందించే నైపుణ్య శిక్షణ చాలా ప్రాముఖ్యమైందని అన్నారు.తల్లిదండ్రులు ఇంజనీరింగ్,ఎంబిఏ వంటి కోర్సులనే కాకుండా మంచి ఉపాధి అవకాశాలు సత్వరం లభించే ఏ.టి.సి కోర్సుల వైపు కూడా తమ పిల్లలను ప్రోత్సాహించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా పిల్లలు బాగా చదువుకొని మన జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో..జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్,ఐటిఐ ప్రిన్సిపల్ బుసిరెడ్డి వెంకటరెడ్డి, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**- ఎకరానికి 25000 నష్టపరిహారం చెల్లించాలి**

**- మాదన్నపేట లో అకాల వర్షాల వల్ల పాడైన పత్తి ,మొక్కజొన్న పంటలను సందర్శించిన ఎం సి పి ఐ(యు) బృందం**

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 27 నిజం న్యూస్ అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఎం సిపిఐ (యు) నేతలు వంగాల రాగ సుధ ,నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి , రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం డిమాండ్ చేశారు .ఈరోజు నర్సంపేట మండలంలోని మాదన్నపేట గ్రామంలో అకాల వర్షాల వల్ల పూర్తిగా పాడైన పత్తి , మొక్కజొన్న పంటలను స్థానిక నాయకత్వంతో కలిసి వారు సందర్శించారు .అనంతరం వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి ,పెట్టుబడి పెట్టిన రైతు పంట వర్షాల వల్ల పాడై పోవటం మూలంగా దుఃఖ సాగరంలో మునిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు .పత్తి పంట ఏమాత్రం కూడా అక్కరకు అక్కరకు రాని విధంగా పెట్టిన పెట్టుబడి సైతం రాలేని దుస్థితిలో ఉందన్నారు .ఈ పరిస్థితుల్లో రైతు ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నాడన్నారు .ఒకవైపు యూరియా అంధక పంట కాపాడుకోవడానికి అష్ట కష్టాలు పడుతున్న రైతు



మరోవైపు అకాల వర్షాలు రైతులను నిండా ముంచాయన్నారు .రైతు సంక్షేమ ప్రభుత్వమని రైతుల కోసమే పని చేస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో మాత్రం రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు .పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు .తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులను అప్రమత్తం చేసి గ్రామానికి ఒక అధికారిని నియమించి పంట నష్టం పై అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు .లేనిపక్షంలో రైతాంగాన్ని సమీకరించి ఆందోళనలో నిర్వహిస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో మాదన్నపేట గ్రామ పార్టీ కార్యదర్శి అనుమాల రమేష్ ,కందికొండ సాంబయ్య , గుర్రం రవి ,ఆకుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు .

# తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటం చేసిన యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ..

రామగుండం సెప్టెంబర్ 27, (నిజం న్యూస్) స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అవిరళ కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో.. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కొండా లక్ష్మణ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారుస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ మాట్లాడుతూ,నిజాం పరిపాలన నుండి స్వాతంత్రం,దాని తర్వాత కూడా ఒక రూపం ఇవ్వాలని ప్రత్యేక తెలగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటం చేశారని, మన రాష్ట్రాన్ని కష్టపడి అభివృద్ధి చేసుకొని వారి ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. మాటలకు మాత్రమే పరిమితం కాకుండా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు మంత్రి పదవిని సైతం 1969 ఉద్యమ సమయంలో రాజీనామా చేసిన, త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, అటువంటి మహనీయుల త్యాగాల ఫలితాలు నేటి తరానికి బంగారు బాటలు వేశాయన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక అభ్యున్నతి కొరకు కృషి చేసిన మహనీయుడని, ఆనాటి పరిస్థితులను



ఎదుర్కొని న్యాయవాదిగా పేదలకు ఉచిత న్యాయ సేవలు అందించారని అన్నారు.హైదరాబాద్ రాష్ట్రంలో,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసన సభ్యులుగా సేవలు అందించారని,మలిదశ ఉద్యమానికి వేదిక అందించారని తెలిపారు.అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని వివిధ సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో.. పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు,ఇతర ప్రజా ప్రతినిధులు, వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి,పద్మశాలి, బి.సి. కుల భాంధవులు,వివిధ కుల సంఘాల ప్రతినిధులు,అన్ని శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏ.ఓ.సిబ్బంది,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఇంట్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ పుట్టింది.

**-మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి.**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 27:తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పుట్టిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ పుట్టింది స్వాతంత్ర్య ఉద్యమం నుండి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు ఎన్నో ప్రజా పోరాటలలో పోరాడిన మన ప్రో. కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసంలో,అలాంటి మహోన్నతమైన వ్యక్తి యొక్క దీరత్వాన్ని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ భావితరానికి గుర్తుండిపోయేలా ట్యాంక్ బండ్ మీద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, వారి పేరు హార్టికల్చర్ యూనివర్సిటీకి పెట్టి గౌరవించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వారి విగ్రహానికి పూలమాల వేసి వినమ్ర నివాళులర్పించి, వారి పోరాట స్ఫూర్తిని భావితరాల యువత పునికి పుచ్చుకుని ఆదిశగా పని చేయాలని కోరిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట



రమణా రెడ్డి .ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డికి శాలువ కప్పి స్వాగతం పలికిన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కన్వీనర్ ఎలగొండ రాజేంద్రప్రసాద్,కో కన్వీనర్, అడ్డగట్ల శ్రీధర్,గొర్లవీడు గ్రామ సీనియర్ నాయకులు నరసయ్య మరియు పద్మశాలి కుల పెద్దలు. వారి వెంట భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 27 (నిజ%శీ% న్యూస్)శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ, జయంతి వేడుకలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు,ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు, హార్టికల్చర్ అధికారి మరియన్న, జిల్లా అధికారులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సంఘం నాయకులు, వి.వెంకన్న, సిహెచ్ ,



వెంకటేశ్వర్లు, పి . రమేష్, పి.అశోక్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.లి

# కమిషనరేట్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

రామగుండం సెప్టెంబర్ 27,(నిజం న్యూస్)స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ :పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,స్వాతంత్ర సమరయోధుడు,తొలి మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా..సిపిమాట్లాడుతూ...కొండా లక్ష్మణ్ బాపూజీ మహనీయుడని,మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని,ఆస్తులను దానం చేశారని,స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని,దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించారు.1952 ఎన్నికల్లో తొలిసారి ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన,కొండా లక్ష్మణ,తర్వాత 1967,1972లో భువనగిరి నుంచి అసెంబ్లీకి ప్రాతినిథ్యం వహించారు.1957-60 వరకు ఉమ్మడి రాష్ట్రం డిప్యూటీ స్పీకర్గా, అనంతరం దామోదరం సంజీవయ్య క్యాబినేట్లో



ఎక్సైజ్,చేనేత,చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక, సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.1969 తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు.తెలంగాణ కోసం ఉద్యమించి,ఉద్యమ కారులతో..ఇందిరాపార్కు వద్ద సత్యాగ్రహ దీక్ష,ఢిల్లీలో జంతర్మంతర్లో సత్యాగ్రహం చేయడం ఆయన పోరాట స్ఫూర్తికి నిదర్శనం. ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకపోతే సమాంతర ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని తేల్చిచెప్పారని వారి జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శం అన్నారు. ఈకార్యక్రమంలో.. అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ గౌడ్,ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్,శేఖర్,సిసి హరీష్, సీపీఓ సిబ్బంది,వివిధ వింగ్స్ సిబ్బంది,ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

వేలేర్ సెప్టెంబర్ 27(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం తహసీల్దార్ కార్యాలయంలోని ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఎమ్మార్వో హెచ్ కొమి కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేశారు .ఎమ్మార్వో హెచ్ కొమి మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణా స్వాతంత్ర్య సమరయోధులు తెలంగాణ ఉద్యమం సాధన కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేశాడు. తొలిదశ మలిదశ ఉద్యమంలో పాల్గొన్నాడు, అయన పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వోవేణుగోపాల్, సీనియర్ అసిస్టెంట్ హేమ నాయక్, ఆర్ఐ సురేందర్,జిపిఓ లు రవి,ఉపేందర్, కంప్యూటర్ ఆపరేటర్ సుజాత,పద్మ,పాల్గొన్నారు.



# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి బాపూజీ కృషి

**- భూపాలపల్లి లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 27: బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం కృషి చేశారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. శనివారం భూపాలపల్లి మంజూరునగర్ లోని పాత కలెక్టరేట్ కూడలిలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ తొలితరం ఉద్యమనాయకుడిగా, నిబద్దత కలిగిన గొప్ప రాజకీయవేత్తగా ఎంతో పేరు తెచ్చుకున్న బాపూజీ జీవితం భావితరాలకు ఆదర్శమన్నారు. బహుజన నేతగా పద్మశాలీలను సంఘటితం చేసేందుకు ఎంతో కృషి చేశారన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం నాడు మంత్రి పదవికి కూడా రాజీనామా చేసి మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి కలిగించారని పేర్కొన్నారు. కలెక్టరేట్ లో భూపాలపల్లి కలెక్టరేట్ లోని ఐడీవోసీ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి కలెక్టర్ తో కలిసి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు పద్మశాలి కుల సంఘ పెద్దలు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.



# డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా.

**-డబల్ బెడ్ రూమ్ ఇండ్లు సాధించేంతవరకు ఉద్యమిస్తాం.**

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్.**

తొర్రూరు సెప్టెంబర్ 27(నిజం చెప్పుతాం)డబల్ బెడ్ రూమ్ ఇండ్లు సాధించేవరకు పోరాటం ఆగదని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శనివారం 9వ రోజు డబల్ బెడ్ రూమ్ ల సాధన కోసం ఆర్డీవో ఆఫీస్ ముందు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డబల్ బెడ్రూంలో లబ్ధిదారులతో మహాధర్న జరిగింది. అనంతరం కార్యాలయం ఏవో కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేయడం వారు స్పందించి మీరు ఇచ్చిన డిమాండ్లను కలెక్టర్ కు పంపిస్తామని పరిష్కారం అయ్యేలా చూస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ ధర్నా అనంతరం జరిగిన సమావేశం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి. యాకుబ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ, గత ప్రభుత్వం కట్టిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రభుత్వం పంచకుండా పేదలను మోసం చేసిందని ఐదు లక్షల డబుల్ బెడ్ రూములు కడితే రెండు లక్షల డబల్ బెడ్ రూమ్ లు మాత్రమే పేదలకు పంచారని వారు అన్నారు. ఈ ప్రభుత్వం గెలిచి రెండు సంవత్సరాల అయినప్పటికీ కూడా పాత ప్రభుత్వ పద్ధతుల్లోనే పోతా ఉంది తప్ప, కొత్తగా ఈ ప్రభుత్వంలో



పేదలకు వచ్చింది ఏమీ లేదని వారు ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్రంలో కమ్యూనిస్టులకు భూ పోరాటాలు , నిర్బంధాలు కొత్తేమి కాదని, రాష్ట్రంలో చాలా జిల్లా కేంద్రాలలో ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను పోరాటం చేసి పేదలకు సాధించి పంచిన ఘనత సిపిఎం పార్టీదని వారు ఈసందర్భంగా గుర్తుకు చేశారు.ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, సోమిరెడ్డి, దర్గయ్య, సాంబయ్య, యాకయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, సోమయ్య, జితేందర్, ఉమా గాని యాకయ్య , అమీర్, బొల్లం మమత, ధర్మయ్య,శోభ, షమీనా, వరలక్ష్మి, అరుణ, రేణుక, అమీనా భవాని గడల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

తొర్రూరు టౌన్ సెప్టెంబర్ 27(నిజం చెప్పుతాం) రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, ప్రతీ ఒక్కరు జీవితంలో ఒక్క సారైనా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి అన్నారు.శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు.డిప్యూటీ డిఎంహెచ్వో శిబిరాన్ని ప్రారంభించారు.రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం మరొకరి జీవితంలో వెలుగు నింపుతుందన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి సమాజానికి ఆదర్శప్రాయంగా నిలువాలని కోరారు.రక్తహీనతతో బాధపడే చిన్నారులు, మహిళలకు దాతలు అందించే రక్తం ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నందన దేవి,వైద్యులు మీరాజ్,



ప్రియాంక,మానస, డాక్టర్ కిరణ్ కుమార్,సిహెచ్ఓ విద్యాసాగర్,డిపిఎమ్ఓ వనాకర్ రెడ్డి,హెల్త్ సూపర్వైజర్ జిలుకర రమేష్,సిబ్బంది అరుణ ,ఝాన్సీ, రాణి,హేమలత,పద్మావతి, సుగుణ భాస్కర్,రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

# లీగల్ సెల్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

## -ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి బి సబిత హాజరు

వలిగొండ సెప్టెంబర్ 27 (నిజం చెపుతాంమండల పరిధిలోని టేకులసోమారంలో గల సాధన మానసిక వికలాంగుల కేంద్రం నందు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశాలనుసారం మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి బి.సబిత హాజరై మాట్లాడుతూ ఈ కేంద్రం నందు ఉన్న వారందరికీ ఇక్కడ అందించే సేవలు మరువలేనివని మనం ఎంత చేసిన తక్కువనే అని అన్నారు. ఎంతో మందికి సేవా చేయాలనే నిండు మనస్సుతో ఎన్నో సేవలు చేస్తున్నారని కొనియాడారు. ఈ వైద్య శిబిరం నందు మొత్తం 30 మందికి చెవి, కండ్లు, నోరు పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో





రోటరీ క్లబ్ అధ్యక్షులు పి సుమంత్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సిద్ది రాములు, కోశాధికారి బి.యాదగిరి, రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ ఎస్పీ ఉపేందర్ రావు, డాక్టర్లు పి.కళ్యాణ్, వి కృష్ణ, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కేంద్రం ఇంఛార్జి జ్యోతి, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ చాంపియన్ ఆఫ్ చేంజ్ నిఫా-2025 అవార్డు గ్రహీతకు ఆత్మీయ సన్మానం

రామగుండం సెప్టెంబర్ 27, (నిజం న్యూస్) పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన సమత ఫౌండేషన్,సమత గ్రంథాలయ నిర్వాహకురాలు చందనగిరి ప్రమీల ఈనెల 21న దేశ రాజధాని న్యూఢిల్లీలోని భారత మండపంలో నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్ %ఒ% యాక్టివిట్స్ సంస్థ వారి 2025 రాష్ట్ర ఛాంపియన్ ఆఫ్ చేంజ్ అవార్డును,వరల్డ్ రివార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇంగ్లాండ్ సర్టిఫికెట్ తో పాటు, పదివేల రూ.నగదును, మెమెంటోను గీతా మనిషి జ్ఞానానంద మహారాజ్,నిఫా ఫౌండర్ అండ్ చైర్మన్ ప్రిత్వాల్ సింగ్ పన్ను, అశ్విని శెట్టి,దిలీప్ కుమార్,అమిత్ గుప్తా ల చేతుల మీదుగా.. అందుకున్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం రోజున, సమతా సైనిక దళ్ నాయకులు,సమత ఫౌండేషన్ సభ్యులు నిఫా అవార్డు గ్రహీత చందనగిరి ప్రమీల మెడలో పూలమాలవేసి,స్వీట్ తినిపించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ..గత 20 సంవత్సరాలుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా సైనిక దళ్,సమతా ఫౌండేషన్,సమత గ్రంథాలయం ద్వారా.. ప్రమీల-నగేష్ దంపతులు చేస్తున్న సేవలను కొనియాడారు.2025 సంవత్సరానికి నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్ %ఒ% యాక్టివిట్స్ సంస్థ దేశవ్యాప్తంగా వివిధ



కళా,సేవా రంగాలలో అత్యుత్తమ సేవలందించిన వారిని రాష్ట్రానికి ఇద్దరు చొప్పున ఎంపిక చేసిన, 48 మందిలో..తెలంగాణ రాష్ట్రం,ఎన్టిపిసి నుండి సమత ఫౌండేషన్ నిర్వాహకురాలు ప్రమీల ఎంపిక కావడం తమకు గర్వంగా..ఉ ందన్నారు. భవిష్యత్తులో మరెన్నో అవార్డులు పొందాలని వారందరికీ ఇంకా ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో.. సమతా సైనిక దళ రాష్ట్ర నాయకులు మార్వడ్ దుర్గం నగేష్,పెద్దపల్లి జిల్లా నాయకులు ముడిమడుగుల సురేష్,చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్,గూడూరి లవన్ కుమార్,గన్న మహేష్, దుర్గం వెంకట నరసయ్య,ధార మొండయ్య,బెక్కం నిఖిల్ సాయి,హరక్షిత తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లుతో పేదల కళ నెరవేరింది



## - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆత్మకూర్(ఎం) సెప్టెంబర్ 27(నిజం చెపుతాం) పల్లెపహాడ్ గ్రామంలో పంది నగేష్ అనిత ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రత్యేక పూజలు చేసి పాలు పొంగించి గృహప్రవేశం చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇచ్చిన మాట ప్రకారం పట్టు బట్టలతో పాటు యటాను కూడా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన వారికీ ఇందిరమ్మ ఇల్లు వస్తాయని కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ ప్రజాపాలనలో అందరికి సంక్షేమ పథకాలు వస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఏమార్వో లావణ్య, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం, మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,ఓబీసీ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యూత్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారూ

# ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఆలేరు సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సంబరాలు స్థానిక సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ,మహిళలు,యువత,పెద్దలందరూ ఉత్సాహంగా పాల్గొని,బతుకమ్మ పూలతో అలంకరించి అనంతరం మహిళలు అందరూ



బతుకమ్మను ఆడిపాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్,ఎంపీఓ అనురాధ దేవి,ఏపీఓ అరుణ కుమారి,టెక్నికల్ అసిస్టెంట్ వానన,వై.రామచంద్రయ్య చారి,కంప్యూటర్ ఆపరేటర్లు లక్ష్మి సరళ,కళ్యాణి,ఐకేపీ సిబ్బంది మరియు ఇతర స్థానికులు పాల్గొన్నారు.

# 50 కోట్ల నిధులతో.. ఏటిసి సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాగూర్

రామగుండం సెప్టెంబర్ 27,(నిజం న్యూస్) రామగుండంలో అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో..కూడిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే. విద్యార్థుల అభివృద్ధి కోసం ఆధునిక సాంకేతికతను అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు50 కోట్ల వ్యాయంతో ఈ ఏటీసీ సెంటర్ ని ప్రారంభించామని, ఈ సెంటర్ ద్వారా..స్థానిక యువతకు నూతన అవకాశాలు లభిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రత్యేకంగా ఐటీ,స్కిల్ డెవలప్మెంట్,రోబోటిక్స్ వంటి రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సెంటర్ రామగుండం ప్రాంతానికి మైలురాయిగా



నిలుస్తుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. యువతకు ఉ పాధి అవకాశాలు పెంచడానికి ఈ కేంద్రం ఉపయోగపడనుందని తెలిపారు. ప్రారంభం సందర్భంగా విద్యార్థులు,స్థానికులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు కృతజ్ఞతలు తెలిపారు.తాజా సాంకేతిక పరిజ్ఞానం అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు. రామగుండంలో అభివృద్ధి దిశగా,మరో అడుగుగా ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిలవనుందన్నారు. ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# చౌటుప్పల్ శ్రీ గాయత్రి కళాశాలలో బతుకమ్మ సంబరాలు





## - ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి

చౌటుప్పల్,సెప్టెంబర్27 (నిజం చెబుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ గాయత్రీ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి పాల్గొని,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయమే కాకుండా మన జీవన విధానం అని అన్నారు.వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మతో పాటు పసుపుతో గౌరమ్మను చేసి పూజించడం మన ఆచారం అని తెలిపారు.కళాశాల చైర్మన్ మయూర్ రెడ్డి మాట్లాడుతూ.. కళాశాల విద్యార్థులు మన సంప్రదాయాన్ని, ఐక్యమత్యాన్ని,పకృతిని కాపాడే పండుగ బతుకమ్మ పండుగ అని తెలిపారు.విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో విచ్చేసి,ఆటపాటలతో సందడి చేశారు.బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తున్న విద్యార్థులను నిర్వాహకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ బండారి మయూర్ రెడ్డి,కరస్పాండెంట్ సుభాష్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ దయాకర్,మరియు అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేసే హమాలీలకు ఏకరూప దుస్తులు పంపణి

## - ఏఎంసీ చైర్మన్,వైస్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,ఆకుల ఇంద్రసేనారెడ్డి

చౌటుప్పల్,సెప్టెంబర్27(నిజం చెపుతాం):వ్యవసాయ మార్కెట్ కమిటీ చౌటుప్పల్ కార్యాలయంలో శనివారం మార్కెట్ యార్డులో పనిచేసే హమాలీ,దడవాయి,చాట వాల లకు





మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో వారికి ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సభ్యులు మహమ్మద్ గౌస్ ఖాన్,చిమ్మల వెంకట్ రెడ్డి,సుర్వి వెంకటేష్ గౌడ్,మార్కెట్ కమిటీ కార్యదర్శి రవీందర్ రెడ్డి,సిబ్బంది,మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బీసీ అభ్యుదయానికి పాటుపడిన గొప్పవ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ


ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆత్మకూర్(ఎం) సెప్టెంబర్ 27(నిజం చెపుతాం) మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాల వేసి నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ బీసీ బిడ్డల అభ్యుదయానికి పాటుపడిన గొప్ప వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. మాజీ మంత్రిగా చేనేత రంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలకు పెద్ద పీట వేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆచార్య కొండా



లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను మనం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు తొర విష్ణు , కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా,మాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్,పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు రచ్చ గోవర్ధన్,ఉపాధ్యక్షులు గడ్డన్ లింగయ్య,ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్ ,మల్లయ్య,వెంకటేశం, పురుషోత్తం,యాదగిరి,నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# స్వంత ఖర్చుతో మహిళలకు చీరలు పంపిణీ చేసిన కల్లూరి బ్రదర్స్.

తుర్కపల్లి, సెప్టెంబర్ 27(నిజం చెపుతాం) : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని వెంకటాపురం గ్రామంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, వెంకటాపురం గ్రామ మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో తమ స్వంత ఖర్చుతో గ్రామ మహిళలకు బతుకమ్మ పండుగ సంబరాల సందర్భంగా శనివారం రోజున చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలు,ఆడబిడ్డలు అత్యంత వైభవంగా పువ్వులనే పూజిస్తూ జరుపుకునే అతి పెద్ద పండుగ బతుకమ్మ పండుగ అని,అలాంటి పండుగకు మహిళలను గౌరవిస్తూ చీరలు పంపిణీ చేయడం తమకు సంతోషదాయకం అని ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సి ఎచ్ శ్యామ్ రెడ్డి,కె, వెంకటనర్సింహా రెడ్డి,అంజిరెడ్డి,కొడపాక వెంకట్ పాపయ్య,నార



నరసింహులు,పల్లెపాటి అనిల్,కర్నాకర్,కరుణాకర్ రెడ్డి,బాలయ్య,వేముల లక్ష్మీ నర్సయ్య,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# స్వాతంత్ర సమరయోధుడు షాహిద్"భగత్ సింగ్"కు భారతరత్న ప్రకటించాలి

- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ



చౌటుప్పల్,సెప్టెంబర్27(నిజంచెపుతాం):షాహిద్ భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ మాట్లాడుతూ.. అతి చిన్న వయసులో దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడ లాడించి,పరాయి దేశ పాలనను సహించని విప్లవ యోధుడు భగత్ సింగ్ అని అన్నారు.ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పార్లమెంటుపై దాడి చేసి నల్ల దొరలకు వ్యతిరేకంగా పోరాడిన నిప్పు కణికం భగత్ సింగ్ అని అన్నారు. నేటి యువత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాసు నరేష్,నాయకులు బోదాసు వెంకటేశం,పల్లె శివకుమార్,డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు పాలమాకుల రాకేష్,వనం విజయకుమార్,బొడిగె సైదులు,తుపాకుల సాయికుమార్,తలాటి రాజు,రుద్రగోని మధు,బోదాసు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ప్రభుత్వ కళాశాలలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు



వేములవాడ,సెప్టెంబర్ 27,(నిజం చెపుతాం)వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పర్యాటక రంగం గురించి బోధించే అధ్యాపకులు అయిన జి.ఆశోక్, ఎమ్ .మహేందర్ రెడ్డిని కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. శరత్ కుమార్ ఎన్. ఎస్.ఎస్. అద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విబిన్న సంస్కృతులు,సంప్రదాయాలు, సాహిత్య, ఆధ్యాత్మిక, పర్యాటక ప్రదేశాల గురించి తెలుసుకోవడంలో పర్యాటక రంగం ఎంతో ఉపయోగపడడమే కాకుండ విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. కాబట్టే ఆసక్తి గల విద్యార్థులు టూరిజం కోర్సులో చేరాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శరత్ కుమార్ ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్ మరియు అద్యాపక అద్యాపకేతర మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గోన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలి

**- తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు గట్టు మొగలయ్య ముదిరాజ్**



చౌటుప్పల్,సెప్టెంబర్27(నిజం చెపుతాం):తెలంగాణే ఊపిరిగా,ప్రత్యేక రాష్ట్ర సాధనే తన ధ్యేయంగా బ్రతికి,తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన వీర యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆయన జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఆ మహనీయుడి విగ్రహానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు గట్టు మొగులయ్య ముదిరాజ్ పూలమాల వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గట్టు మొగలయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వరంగల్ డిక్లరేషన్ సమావేశంలో కొండ లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలని మా పార్టీ లక్ష్యంగా ప్రకటించిన విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు గట్టు మొగలయ్య ముదిరాజ్,జెట్ట కృష్ణ కురుమ,శివ కుమార్,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కి భారతరత్న ఇవ్వాలి



జడ్చర్ల సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం) ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 130వ జయంతిని పురస్కరించుకొని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రజాసంఘాల నాయకులు, బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, రజక సంఘం జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాస్ , ఫకీర్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఫకీర్ జహంగీర్ పాషా, సామాజికవేత్త గోనెల రాధాకృష్ణ, బీసీ జాగృతి సేననాయకులు గొడుగు నరసింహులు, సురభి విజయకుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు గంగాపూర్ భీమ్ రాజు, ఆనంద్ తదితరులు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ 1969 నుండి, 2012 వరకు తెలంగాణ ప్రాంతంలోపురుడు పోసుకున్న అన్ని ప్రజా ఉద్యమాలలో తన వంతు కీలకపాత్ర పోషించడం తోపాటు, నిజాం విముక్త తెలంగాణ కోసం,తెలంగాణ తొలిమలి దశ ఉద్యమం లో, భారత స్వతంత్ర సంగ్రామంలో, కూడా కీలక భూమిక పోషించారని ఆయన సేవలను కొనియాడారు,, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ్యులుగా, మంత్రిగా కూడా ఆయన సేవలు అందించారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీకి భారతరత్న బిరుదు ప్రకటించాలని కోరారు.

# బీసీ అభ్యుదయానికి పాటుపడిన గొప్పవ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



ఆత్మకూర్(ఎం) సెప్టెంబర్ 27(నిజం చెపుతాం) మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాల వేసి నివాళులుఅర్పించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ బీసీ బిడ్డల అభ్యుదయానికి పాటుపడిన గొప్ప వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. మాజీ మంత్రిగా చేనేత రంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలకు పెద్ద పీట వేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను మనం కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్ పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు,గౌరవ అధ్యక్షులు రచ్చ గోవర్ధన్,ఉపాధ్యక్షులు గర్దాసు లింగయ్య,సుల్తాన్ పురుషోత్తము,ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనివాసు,కార్యవర్గ సభ్యులు,నల్ల బిక్షపతి బోడ యాదగిరి మరియు,పెంట శంకరయ్య,ఎలగందుల మల్లయ్య పాల్గొన్నారు

# చికెన్ వ్యర్థాల బహిరంగ వేలం టెండర్ సమాప్తం

జడ్చర్ల సెప్టెంబర్ 27 (నిజం చెబుతాం) శనివారం మున్సిపాలిటీ కార్యాలయంలో 2025 -26 సంవత్సరంకుగాను చికెన్/ మటన్ /చేపల వ్యర్థాల సేకరణకు బహిరంగ వేలంకు 4 అభ్యర్థులు టెండర్ వేయగా ఆ టెండర్ వై.పరుశురాముడు 20 లక్షల 60 వేలకు బహిరంగవేలం పాటలో టెండర్ దక్కించుకున్నాడు.ఇట్టి కార్యక్రమంలో చైర్ పర్సన్ కోనేటి పుష్పలత , వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక మరియు కమిషనర్ జి లక్ష్మారెడ్డి , కౌన్సిలర్స్ కోట్ల ప్రశాంత్ రెడ్డి, కుమ్మరి రాజు, చైతన్య చౌహన్, సతీష్, రహీం, సుంకసారి రమేష్, బుక్క మహేష్, విజయ్, మరియు మున్సిపల్ అధికారులు, శ్రీ ప్రవీణ్ కుమార్ , శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్ , వార్డ్ ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారుగొర్రెల, మేకల సంత రెండవ వారం అధిక సంఖ్యలో విక్రయదారులు అమ్మకం దారులుగొర్రెల మేకలను అధిక సంఖ్యలో కొనుగోలు చేయడం జరిగినది ఈ సంత ఇంత విజయవంతంగా నడవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు. మున్సిపాలిటీ కార్యాలయంలో ఈరోజు చాలా ఘనంగా బతుకమ్మ సంబరాలను ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ , కమిషనర్ మహిళా సంఘాల మహిళ మనులు ఆటపాటలతో ఆడుతూ పాడుతూ ఉత్సాహంగా కార్యక్రమం చేయడం జరిగినది

# అనపర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా గంగుమళ్ళ వెంకట తలుపులమ్మదేవి



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు) చల్లా శ్రీనివాస్... జిల్లా బ్యూరో.సెప్టెంబర్ 27..నిజం చెపుతాం న్యూస్..అనపర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా బిక్కవోలు మండలం మెళ్ళూరు గ్రామానికి చెందిన ప్రముఖ టిడిపి నాయకుడు,అనపర్తి నియోజకవర్గ టీడీపీ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు గంగమళ్ళ శ్రీనివాస్ సతీమణి అయిన వెంకట తలుపులమ్మ దేవి నియమితులయ్యారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి అత్యంత సన్నిహితుడైన గంగుమళ్ళ శ్రీనివాస్ సతీమణికి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా అవకాశం దక్కడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంగుమళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ...తమకు ఈ అవకాశం ఇచ్చిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట తలుపులమ్మ దేవి మాట్లాడుతూ.... తన విధులను సక్రమంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ వెంకట తలుపులమ్మ దేవికి మెళ్ళూరు గ్రామ కూటమినాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

# ఎంబిబిఎస్ చదువుతున్నా అమ్మాయికి అండగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



జడ్చర్ల సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం) పట్టణానికి చెందిన మిద్దె రవి లక్ష్మిల కూతురు మిద్దె పల్లవి ఎంబిబిఎస్ మూడవ సంవత్సరం చదువుతున్నది ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకోడానికి కష్టంగా ఉందని తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి ఎంబిబిఎస్ కోర్స్ మూడో సంవత్సరానికి ఖర్చులకు గాను లక్ష రూపాయలు నగదును అమ్మాయి తల్లిదండ్రులకు ఇవ్వడం జరిగింది ఇదేవిధంగా పల్లవి కోర్సు పూర్తయ్యే వరకు ప్రతి సంవత్సరం లక్ష రూపాయల నగదును ఇవ్వడానికి ఎమ్మెల్యే ఇస్తానని ఒప్పుకున్నాడు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిత్యానందం మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం సర్ప రాజు మార్కెట్ డైరెక్టర్ లక్ష్మణ్ యాహియా మరియు నాగేష్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా నగదు పొందిన తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేసినారు.

# ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషితోనే క్షేమంగా విడుదలయ్యాం..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) సెప్టెంబర్ 27:-కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ నిర్వీరామ కృషితోనే తాము శ్రీలంక జైలు నుండి క్షేమంగా విడుదలయ్యామని కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులు సంతోషం వ్యక్తం చేశారు. జైలు నుండి విడుదలైన మత్స్యకారులు శనివారం కాకినాడ కు పయనమవ్వగా, మార్గమధ్యంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు ఫోన్ చేసి కృతజ్ఞతలు తెలిపారు. దేశం కానీ దేశంలో దిక్కుతోచని స్థితి లో ఉన్న తమను క్షేమంగా విడిపించేందుకు గత నెల రోజులుగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఎంతో కృషి చేశారని, ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడడంతో పాటు తమ కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపి అండగా నిలిచారన్నారు. ఎంపీ ఉదయ్ చొరవ వల్లే చరిత్రలో తొలిసారిగా పట్టుకున్న బోట్లని తిరిగి అప్పగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మత్స్యకారుల విడుదల కోసం ఎప్పటికప్పుడు శ్రీలంక అధికారులతో పాటు భారత విదేశాంగ శాఖ అధికారులతో సంప్రదింపులు జరగడంతో ప్రయత్నాలు ఫలించి విజయం సాధించామన్నారు.

# పీసీబీ నివేదికలో వాస్తవాలు లేకుంటే అన్నంత పని చేస్తా



జడ్చర్ల సెప్టెంబర్ 27, (నిజం చెపుతాం)

అరబిందోపై అధికారుల నివేదిక కోసం ఎదురు చూస్తా

అరబిందోను తగులబెట్టాలనే నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తా

రైతులకు న్యాయం చేయడం కోసం ఎంతకైనా తెగిస్తాపీసీబీ అధికారులు నిజాయితీగా నివేదిక ఇవ్వాలి

౨ రైతులకు అన్యాయం చేస్తున్న అరబిందోపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ అరబిందో ఫార్మా కంపెనీలో కలుషిత జలాల విషయంగా తనిఖీలు చేసిన కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు ఇచ్చే నివేదిక కోసం ఎదురు చూస్తానని, వారి నివేదిక చూసిన తర్వాత అరబిందో వ్యవహారంపై ఏం చేయాలో నిర్ణయిస్తానని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. అధికారుల తనిఖీల నేపథ్యంలో ఆదివారం అరబిందో ను తగులబెట్టాలని తాను తీసుకున్న నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నానని చెప్పారు. గతంలో కూడా ఇలాంటి తనిఖీలు జరిగాయని వాటివల్ల ఒరిగిందేమీ లేదని, ఇప్పుడు కూడా అధికారులు ఇచ్చే నివేదికలో వాస్తవాలు లేకపోతే తాను అన్నంత పని చేస్తానని హెచ్చరించారు.పోలేపల్లి ఫార్మా సెజ్ లోని అరబిందో ఫార్మా కంపెనీలోని కలుషిత జలాలను సమీపంలోని ముద్దిరెడ్డిపల్లి చెరువులోకి మళ్లిస్తుండటంతో ఆ చెరువులోని చేపలు చనిపోతున్నాయని, ఈ నీటి కారణంగా రైతుల పొలాల్లో పంటలు కూడా దెబ్బతింటున్నాయని గతంలో అధికారులతో పాటు అసెంబ్లీలోనూ ఫిర్యాదు చేసిన అనిరుధ్ రెడ్డి శుక్రవారం అరబిందో నుంచి కలుషిత జలాలను మళ్లీ చెరువులోకి మళ్లించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో పీసీబీ అధికారులకు శనివారం ఒక్క రోజు టైమ్ ఇస్తున్నానని, ఈ ఒక్క రోజులో వారు చర్యలు తీసుకోని పక్షంలో ఆదివారం ఉదయం 11 గంటలకు తాను నేరుగా అరబిందో వద్దకు వెళ్లి గతంలో ప్రకటించిన విధంగానే అరబిందోను తగులబెడతానని అల్టిమేటం జారీ చేసిన విషయం కూడా అందరికీ తెలిసిందే. ఈ విషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన నేపథ్యంలో అనిరుధ్ రెడ్డి హెచ్చరించిన మేరకు పీసీబీ అధికారులు ఆదివారం హుటాహుటిన సెజ్ కు వచ్చి అరబిందో ఫార్మాలో తనిఖీలు నిర్వహించడంతో పాటుగా కలుషిత జలాలను మళ్లించిన ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. తాము తనిఖీలలో గుర్తించిన అంశాలపై నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని చెప్పారు. శనివారం మీడియాకు పంపిన ప్రకటనలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ అంశంపై స్పందిస్తూ, తాను కోరిన విధంగా పీసీబీ అధికారులు చర్యలు తీసుకోవడంలో భాగంగా తనిఖీలు చేసిన కారణంగా ఆదివారం తాను అరబిందోను తగులబెడతానన్న నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నానని, తనిఖీల అనంతరం పీసీబీ అధికారులు ఇస్తామన్న నివేదిక కోసం ఎదురుచూస్తామని చెప్పారు. ఈ నివేదికను చూసిన తర్వాత అరబిందో విషయంగా ఏం చేయాలో నిర్ణయిస్తామని తెలిపారు. గతంలోనూ తాను పీసీబీ అధికారులకు ఫిర్యాదులు చేయడం, వారు ఇలాంటి అరబిందోలో నిర్వహించడం జరిగిందని గుర్తు చేసారు. శుక్రవారం అరబిందో నుంచి కలుషిత జలాలు చెరువులోకి మళ్లించిన వీడియోలను కూడా తాను మీడియాకు విడుదల చేసిన విషయాన్ని ప్రస్తావించారు. అరబిందో నుంచి కలుషిత జలాలను ముద్దిరెడ్డిపల్లి చెరువులోకి మళ్లిస్తున్న మాట వాస్తవమని, దీని వల్ల రైతులు నష్టపోతున్నది కూడా నిజమేనని, అయితే ఈ వాస్తవాలు పీసీబీ అధికారుల నివేదికలో కనబడకపోతే తాను అన్నంత పని చేస్తానని మరోసారి హెచ్చరించారు. పీసీబీ అధికారులు ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిజాయితీగా తమ నివేదికను ఇవ్వాలని అనిరుధ్ రెడ్డి కోరారు. కాగా శనివారం అరబిందోలో తనికీలు నిర్వహించిన పీసీబీ అధికారుల్లో జాయింట్ చీఫ్ ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్, పీసీబీ ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్, పీసీబీ ఏఇ, జీఎం ఇండస్ట్రీస్ తదితర అధికారులు ఉన్నారు.

# దుర్గామాతకి ప్రత్యేక పూజలు చేసిన బీసీ లీడర్ మంగ శ్రీనివాస్



ఆత్మకూర్(ఎం) సెప్టెంబర్ 27(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బీసీ సంఘం నాయకులు మంగ శ్రీనివాస్,వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వచనాలు అందుకోవడం సంతోషంగా ఉందని గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.

# సంకాడ రైతు భరోసా కేంద్రంలో రైతులకు యూరియా పంపిణీ

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా సెప్టెంబర్ 27. సంకాడ పంచాయతీ లో రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు, దేశగిరి.గంగాధర్ మండల తెలుగు యువత ఉపా అధ్యక్షులు, మామిడి నాగేంద్ర మాజీ మండల జనరల్ సెక్రెటరీ , ఎస్ బుజ్జి పడాల్, దుచ్చరి కోటి బాబు. సర్పంచ్ దేశగిరి నాగులమ్మ విహెచ్ఏ సాగిన కైలాస్పతి, మామిడి చంటిబాబు తదితరులు



# గ్రూప్ వన్‌లో సత్తా చాటిన గోవిందాపురం (ఏ) గ్రామ వాసి

## - రాష్ట్రంలో 92వ ర్యాంకుతో 'డీపీఓ' పోస్ట్ సాధించిన భాగం నిఖిల రామచంద్ర

బోనకల్ : సెప్టెంబర్ 27 నిజం చెపుతాం మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామ వాసి, భాగం రాము, గీతాదేవి ల కుమార్తె భాగం నిఖిల గ్రూప్ వన్ లో సత్తా చాటి జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ ) పోస్ట్ సాధించింది. మొదటి నుండి చదువుల్లో రారాణి గానే నిలిచింది. పదవ తరగతి వరకు పబ్లిక్ స్కూల్లో చదివి, విజయవాడ (గొల్లపూడి) నారాయణ జూనియర్ కాలేజీలో 98% మార్కులతో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసింది. నారాయణ ఐఏఎస్ అకాడమీలో 90%



మార్కులతో కాలేజ్ టాపర్ గా డిగ్రీ పట్టా అందుకుంది. దూరవిద్య ద్వారా ఎంఏ సోషియాలజీ పూర్తి చేసిన నిఖిల యుజిసి నెట్ రాసి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ సాధించారు. తాజాగా వెలువడిన గ్రూప్ వన్ ఫలితాలలో స్టేట్ 92వ ర్యాంకు సాధించి డీపీఓ పోస్ట్ సాధించారు. ఆమె విజయం పట్ల గోవిందాపురం ఏ గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు, భాగం పాపారావు భాగం నిఖిల డిపిఓ పోస్ట్ సాధించటం గోవిందాపురం ఏ గ్రామానికి గర్వకారణం అని అన్నారు. గ్రామస్తులు, మండల అధికారులు అభినందనలు తెలిపారు

# బాల్యవివాహాలు లేని దేశం దిశగా భారత్

## - రికార్డు స్థాయిలో 69% కేసుల తగ్గుదల %- %- ఏఐడి డైరెక్టర్ పి.ఎస్.ఎస్. హరి ప్రసాదరావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతదేశంలో బాల్యవివాహాలు గణనీయంగా తగ్గుముఖం పడుతున్నాయని ఆడపిల్లల వివాహాలు 69% మరియు బాలుర వివాహాలు 72% తగ్గాయని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఏఐడీ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరిప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ విడుదల చేసిన టిప్పింగ్ పాయింట్ టు జీరో ఎవిడెన్స్ టు వర్ల్డ్ ఫ్రీ భారత్ అను నివేదిక బాల్య వివాహాలకు వ్యతిరేకంగా బలమైన నిరోధకాలుగా ఎఫ్ఐఆర్లు మరియు న్యాయపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా సాధ్యమైంది అని తెలుపుతుందన్నారు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామి అయిన యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ జిల్లా పరిపాలన గ్రామ పెద్దలు మరియు పిల్లల రక్షణ కోసం కమ్యూనిటీ కార్యకర్తల సంబంధంతో పనిచేస్తుందని గత మూడు సంవత్సరాలలో ఎన్నో బాల్యవివాహాలను ప్రాథమిక దశలోనే గుర్తించి నిలుపుదల చేసింది అని తెలిపారు బాలివివాహాలను అంతం చేయడానికి తమ సంస్థ ఖమ్మం సూర్యాపేట మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ముందు వరుసలో ఉండి అధికారులు మరియు వివిధ సంఘాలతో చేయి చేయి కలిపి పని చేస్తున్నామని సగర్వంగా తెలియజేస్తున్నామని డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు అన్నారు క్షేత్రస్థాయిలో పనిచేస్తూ పిల్లలు చదువుకోవడానికి వారు వయోజనులై




ఎదగడానికి అపార అవకాశాలను పొందే భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని తెలిపారు 2030 నాటికి పిల్లలపై జరిగే ఈ నేరాన్ని అంతం చేయడంలో విద్య అవగాహన మరియు చట్టపరమైన చర్యలు అనే సాధనాలు కీలకమైనవని ఆయన పేర్కొన్నారు ఈ ప్రయత్నం కొనసాగిస్తే భారతదేశము 2030 నాటికి బాల్య వివాహ రైతంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు కావున ఇది ఒక జాతీయోద్యముల మారిందని ప్రతి ఒక్కరు కూడా బాలల యొక్క మెరుగైన భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికల ఆధారంగా వారికి సరైన అవకాశాలను కల్పిస్తూ పరిపక్వతతో నైపుణ్యత కూలినటువంటి యువ భారతీయులను తయారు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాద్ రావు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్స్ కే శ్రీనివాస్ వి రాజేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దుస్సా సమ్మయ్య ఆధ్వర్యంలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాలలు వేసి 110వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ తొలి దశ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించి మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడారు అన్నారు. దేశ సేవ కోసం అంకితమైన



వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. అనంతరం పూల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల ఉపాధ్యక్షులు మహేశ్వరపు రమేష్, ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, ట్రెజరర్ మెరుగు రవీంద్రనాథ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, సెక్రెటరీ నరసింహరావు, చీఫ్ అడ్వైజర్ గుండ్ల వెంకటేశ్వరరావు (జి వి), కోట రాంబాబు, వెన్నం వెంకట్రావు, సిరిపురం కోటేశ్వరరావు, గంగ శెట్టి శ్రీనివాస్,తాటి సత్యనారాయణ, ఆమంచి ప్రసాదు, కొరివి సతీష్, కోట వెంకటేశ్వరరావు, కొరివి బసవయ్య, గోదారి రాజేశ్వరరావు, వెన్నం సత్యనారాయణ, జాగీరపు కనకయ్య, గుండా సత్యనారాయణ, దాసరి అనిల్ కుమార్ పద్మశాలి కుల బాంధవులందరూ పాల్గొనడం జరిగింది.

# జిల్లా కేంద్రంలో వ్యక్తి దారుణ హత్య

సెప్టెంబర్ 27నిజం చెపుతాం సూర్యాపేట సూర్యాపేట, రూరల్ : జిల్లా కేంద్రంలో వ్యక్తి దారుణ హత్య కు గురైన ఘటన కలకలం సృష్టించింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక రాజీవ్ నగర్ కు చెందిన సారగండ్ల శివ(28) ను పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కుసుమవారి గూడెం వైన్స్ ఎదురుగా షాపులో కత్తులు, గొడ్డళ్లతో దారుణంగా నరికి చంపారు.



శివతో గతంలో పాత కక్షలు ఉన్న మధు, శ్రీరామ్, సతీష్ లే చంపారని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. మృతునికి భార్య అఖిల, కూతురు విజయశ్రీ, కొడుకు రిషి ఉన్నారు. ఘటన స్థలాన్ని డిఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ రాజశేఖర్, ఎస్సై బాలు నాయక్ లు పరిశీలించి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం స్థానిక జనరల్ ఆసుపత్రి కి తరలించారు.

# కోదాడ పట్టణ ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన పులి వెంకటేశ్వర్లు

కోదాడ, సెప్టెంబర్ 27 ( నిజం చెపుతాం కోదాడ పట్టణ ఎస్సైగా పులి వెంకటేశ్వర్లు శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు గతంలో ఏఎస్సైగా బాధ్యతలు నిర్వహించి పదోన్నతు పై కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు, బంధువులు అభినందనలు తెలిపారు.



# ఏటీసీ కేంద్రాల ద్వారా యువతకు ఉజ్వల భవిష్యత్తు..

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు. సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఆధునిక శిక్షణా కేంద్రం ( ఏ టి సి ) ల ద్వారా యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 65 ఏటీసీలను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో ఏర్పాటుచేసిన ఏటీసీ కేంద్ర%శీ% ను పినపాక శాసనసభ్యులు ప్రారంభించి ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా యువత ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఉద్దేశంతో ఏటీసీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏటిసిల ద్వారా యువత మరింత ఆధునిక సాంకేతికతను నేర్చుకొని మంచి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు అన్నారు. గతంలోనూ పారిశ్రామిక విద్య అందించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఐటిఐ లను ఏర్పాటు చేసింది. అదేవిధంగా మారుతున్న కాలానికి అనుగుణంగా యువతలో ఆధునిక సాంకేతికతను అభివృద్ధి చేయడం కోసం ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను తమ ప్రభుత్వమే ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ అభివృద్ధిలో భాగంగా యువతలో విద్యా ఉద్యోగ అవకాశాలను కల్పించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఏటీసీ చదువుతున్న విద్యార్థులకు ప్రతినెల 2000 రూపాయలు స్కాలర్షిప్ అందించాలనే




ముఖ్యమంత్రి నిర్ణయం అభినందనీయం అన్నారు. దీనివలన గ్రామీణ నిరుపేద యువతకు ఎంతో మేలు కలుగుతుంది అన్నారు. ప్రభుత్వం కల్పించే అవకాశాలను గ్రామీణ ఆదివాసి గిరిజన యువత సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. అనంతరం ఐటిఐలో అత్యుత్తమ మార్కులు పొందిన విద్యార్థులను అభినందించారు. ఏటీసీలోని వివిధ రకాల యంత్రాలను పరిశీలించి వాటి పనితీరు గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సంపాదించుకొని మీ కుటుంబాలలో వెలుగులు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపాల్ జి రవి డిప్యూటీ తాసిల్దార్ రామారావు, లేబర్ ఆఫీసర్ రాజు, టీజీఐసీ ఏఈ శివకుమార్ ఐటిఐ ఏటీవోలు ఎం శ్రీనివాసరావు జీవీ కృష్ణారావు ఏ నర్సయ్య వేణుగోపాల్ నాయుడు ఏటీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

పాలేరు, ముదిగొండ. సెప్టెంబర్ 27 ( నిజం చెపుతాం న్యూస్ )ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు. డాక్టర్ రామారావు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు ప్రతీకగా నిర్వహించే బతుకమ్మ వేడుకలు పి యచ్ సి లో ఘనంగా నిర్వహించారు. 7వ రోజు వేపకాయల బతకమ్మా వేడుకలలో మహిళ అధికారులు సిబ్బంది తో కలిసి వైద్యాధికారి అంకం అరుణాదేవి పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలలో భాగంగా ప్రత్యేకంగా బతుకమ్మలను పేర్చి గౌరమ్మ తల్లికి పసుపు కుంకుమలతో పూజలు చేశారు.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ అటలు పాటలతో వైద్యాధికారి సిబ్బంది సందడి చేశారు. ఈ యొక్క కార్యక్రమం లోప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అంకం అరుణదేవి, సిఎచ్ఓ మధుసుధణరావు, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు, సూపర్వైజర్లు లత, పద్మావతి, స్టాఫ్ నర్సులు కుమారి, శారద ఫార్మసిస్ట్ సత్యవతి యమ్ యల్ యచ్ పి లు దేవేందర్, ప్రవీణ్ , మరియు ఏ యన్ యమ్ లు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.





# నిబద్ధత కలిగిన నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

## - ఉద్యమకారుడు కి ఘనంగా నివాళులు కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్సెప్టెంబర్ 28 ( నిజంచెపుతాం)తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు, బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు సకినాల ప్రసాద్ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతరం



కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖ స్వతంత్ర సమరయోధులు, తెలంగాణ ఉద్యమం తొలితరం ఉద్యమకారులు, క్విట్ ఇండియా పోరాటం, గైర్ ముల్కీ ఆందోళన, తెలంగాణ ఉద్యమంలో తమదైన పాత్ర పోషించిన స్వతంత్ర సమరయోధులు నిబద్ధత కలిగిన రాజకీయవేత మాజీ మంత్రి వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొనియాడారుకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉద్యమ నాయకులు సకినాల ప్రసాద్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, రామాంజనేయులు, అడ్వకేట్ పవన్,శ్యామ్,బంటి మొదలగు వారు పాల్గొన్నారు

# పాలకీడు మండల గ్రామ సర్పంచ్ రిజర్వేషన్ ప్రక్రియలు అవకతవకలు

## - సిపిఎం నేత కందగట్ల అనంత ప్రకాష్ ఆరోపణ

పాలక వీడు జూలై 27 నిజం చెపుతాం న్యూస్ 10 శాతం ఎస్సీలకు ఉండాల్సిన దానికి నాలుగు ఎస్సీ రిజర్వుడ్ అయ్యాయని వారికి 19 శాతం అమలు అయిందని బీసీలకు 42 శాతం ఉండాల్సిన వారికి 8 రిజర్వుడు స్థానాలు రావడం ఏంటని ఎస్టీలకు ఆరు రిజర్వ్ అయ్యాయని వారికి 17% ఉండాలని కానీ 19 శాతం వచ్చిందని అదేవిధంగా 31 శాతం జనరల్ స్థానాలు రావాలి వారికి కేవలం రెండే జనరల్ స్థానాలు రావడం పట్ల అందరూ పూర్తిగా గిరిజనులు ఉన్న బెట్ట తండా కేటాయించా రని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ తప్పుబట్టారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు సమీక్ష చేయాలని ఏ పద్ధతిన రిజర్వేషన్ ప్రక్రియ కొనసాగించారు పై అధికారులు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు రిజర్వేషన్ ప్రక్రియలో అవకతవకలు జరిగినట్టు ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని వాటిని అధికారులు సమీక్షించి చట్ట ప్రకారం రిజర్వేషన్ల వాటాల ప్రకారం సర్పంచ్ రిజర్వేషన్ లను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు



# స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం

కోదాడ,సెప్టెంబర్27( నిజం చెపుతాం) కోదాడ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధమవుతున్నారు.నియోజకవర్గం లోని గ్రామ పంచాయతీలు, మండలాలలోని వార్డులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీల రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ పూర్తయింది. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఎంపీడీవోలు గ్రామాల్లోని వార్డుల రిజర్వేషన్లను ఖరారు చేశారు. అదేవిధంగా మండలాల పరిధిలో ఎంపీటీసీలు,సర్పంచ్‌ల రిజర్వేషన్లను శనివారం ఆర్డీవో కార్యాలయం లో నిర్వహించారు.2011జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, మహిళా రిజర్వేషన్లను నిర్ణయించగా,2024 లో



నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల గణన సర్వే ఆధారంగా బీసీల రిజర్వేషన్లు ఖరారు చేయడం విశేషం.కోదాడ మండల సర్పంచ్ ల రిజర్వేషన్లు అడ్లూరు బీసీ మహిళ,అల్వాలపురం బీసీ జనరల్,బిక్యా తండా జనరల్, చిమిర్యాల జనరల్, దొరకుంట బీసీ జనరల్, గణపవరం ఎస్సీ మహిళా, గుడిబండ ఎస్సీ జనరల్, కాపుగల్లు బీసీ జనరల్, కూచిపూడి జనరల్, కూచిపూడి తండా ఎస్టీ జనరల్, నల్లబండ గూడెం బీసీ జనరల్, రామలక్ష్మం పురం జనరల్ మహిళ, రెడ్లకుంట ఎస్సీ జనరల్, తొగర్రాయి బీసీ మహిళ రిజర్వేషన్లను అధికారంగా ప్రకటించారు.

# బతుకమ్మ పండుగ సంబరాలు

**- యనగందుల నాగరాజు వైద్యాధికారి, పి హెచ్ సి నాగారం**

నాగారం సెప్టెంబర్ 27. నిజం చెప్తుతాంతెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ వేడుకలు అని డాక్టర్ యనగందుల నాగరాజు అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నాగారం ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ఆట పాటలతో ఆడి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. బతుకమ్మ...బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ హుషారుగా పాటలు పాడుతూ సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, డాక్టర్ హర్ష వర్ధన్,హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ, పి హెచ్ ఎన్ ఓ అరుణ కుమారి, సూపర్ వైజర్ వినోద,నర్సింగ్ ఆఫీసర్ సుజాత, రాజేష్,యాదగిరి, ప్రవీణ్ రెడ్డి, నాగరాజు, ఆరోగ్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు



# లంబాడ గిరిజన ఆత్మీయ సమావేశం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 27 నిజం చెప్తుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణ కేంద్రంలో గల టౌన్ హాల్ నందు లంబాడ గిరిజన ఆత్మీయ సమావేశమును గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు న్యాయవాది నగేష్ రాథోడ్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశము నందు పలువురు లంబాడీ వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ కోయ గోండు జాతుల వారిని వెనక నుండి నడిపిస్తున్న రాజకీయ నాయకుల భరతం పడతానని అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ముఖ్య సంజీవ్ నాయక్ మాట్లాడుతూ జాతుల మధ్య మరియు కులాల మధ్య చిచ్చు రేపుతున్నటువంటి కోయ గుండు నాయకులైనటువంటి సోయం బాబురావు మరియు తెల్లం వెంకట్రావు భరతం పట్టాల్సిన సందర్భం వచ్చిందని ఈరోజు ఎస్టీ జాబితా నుండి లంబాడి వారిని తొలగించాలనడం అవివేకమైనటువంటి చర్యాన్ని వీరి వెనక రాజకీయ నాయకుల హస్తము ఉందని, ఇలాంటి కుట్రలకు పాల్పడితే రాబోవు రోజుల్లో వారు తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని రాష్ట్రవ్యాప్తంగా లంబాడ జాతి వారు సుమారుగా 90 నియోజకవర్గాలలో ఎవరు ఎమ్మెల్యే కావాలన్నా లంబాడ జాతి వారి డిసైడ్ ఫ్యాక్టర్ గా ఉన్నారని అలాంటి లంబాడి జాతికి ద్రోహం చేసే కచ్చితంగా బుద్ధి చెప్పాల్సి వస్తుందని, భౌగోళికంగా రాజ్యాంగంలో పేర్కొన్నట్లు లంబాడి జాతి వారికి ప్రత్యేకమైన వేషధారణ ప్రత్యేకమైన భాషా ప్రత్యేకమైనటువంటి సంస్కృతి, గ్రామాలకు దూరంగా తండాలలో నివసిస్తూ, ప్రత్యేకమైన భాష గోరుబోలి రాజ్యాంగం లో పేర్కొన్న అన్ని విశిష్టతలు లంబాడి వారికి ఉండబట్టి లంబాడి వారిని ఎస్టీ జాబితాలో చేర్చడం జరిగిందని అలాంటి జాతి వారిని తొలగించాలనడం అవివేకమైన తొండి చర్యని కేవలం రాజకీయ లబ్ది కోసం మాత్రమే కొంతమంది రాజకీయ నిరుద్యోగులు ఇలాంటి ఉద్యమాలను చేస్తున్నారని, ఇలాంటి చర్యలు మానుకోకపోతే రాబోవు రోజుల్లో లంబాడ సామాజిక వర్గం యావత్తు అనేక రూపాలలో ఉ



ద్యమాలు చేసి వారి అస్తిత్వం కోసం ఆత్మగౌరవం కోసం ఎలాంటి ఉద్యమాలు చేయడానికి అయినా వెనకాడరని రాబోవు రోజుల్లో కచ్చితంగా కోయ గోండులను వెనుక నుండి నడిపిస్తున్న వారిని భరతం పట్టి రోజులు మరింత దూరంలో లేదని సోయం బాబూరావు తెల్లాం వెంకట్రాములను వెంటనే కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ నాయక్ , గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నగేష్ రాథోడ్, మాజీ సర్పంచ్ మరియు ఎంపీటీసీ బాణావతు వెంకటేశ్వర్లు నాయక్, మట్టంపల్లి మండల మాజీ జడ్పిటిసి బాణావత్ జగన్ నాయక్,గరిడేపల్లి మండల అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్, డాక్టర్ వెంకటాద్రి నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ అధికార ప్రతినిధి వెంకట్రాం నాయక్,డాక్టర్ జితేంద్రుడు, అజ్మీర నాగరాజు నాయక్, గుగులోతు డాక్టర్ మోహన్ రావు నాయక్, చందు నాయక్,నరసింహ నాయక్, హం బంజారా వ్యవస్థాపక అధ్యక్షులు మాలవతు లక్ష్మణ్ నాయక్, రాజు రాథోడ్, నాగు నాయక్ భరత్,పద్మ బాయ్, హేమ్లా నాయక్, లావుడియా శీను, బాణావత్ సైదా, రాజశేఖర్, కోట నాయక్, గుగులోతు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, మరి నాయక్, హుస్సేన్ నాయక్, బా స్య నాయక్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నూతనంగా ప్రారంభించబడిన మినిస్టర్ సీప్ అండ్ బెస్ట్ (సెలూన్) బార్బర్ షాప్

హుజూర్ నగర్ సెప్టెంబర్ 27 నిజం చెప్తుతాం న్యూస్ రాజీవ్ సర్కిల్ సెంటర్లో హుజూర్నగర్ సిఐ చరమంద రాజు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగాని నాగన్న గౌడుతో కలిసి ప్రారంభించారు యువతకి చేయూతనిస్తూ యువత నిరుద్యోగ వృత్తికి అభివృద్ధికి ముందుండాలని పేర్కొన్నారు రానున్న రోజుల్లో యువత దేశానికి అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు , యువత మునుముందు అభివృద్ధి పథంలో నడవాలని యువతకి ఎల్లవేళలా అందుబాటులో ఉ ంటామని యువత అభివృద్ధికై పాలుపంచుకుంటామని అన్నారు



పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు పిల్లుట్ల సుజిత్ చంద్రగిరి ఆంజనేయులను అభినందిస్తూ ఇలాగే యువత ముందుకు వెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ హుజూర్నగర్ బ్లాక్ అధ్యక్షులు చిట్యాల అమర్నాథరెడ్డి ఐఎన్టీయూసీహుజూర్నగర్ మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి చింతకాయల రాము మునగోటి హనుమంతరావు ఫకీరు లింగారెడ్డి పిల్లట్ల వెంకటరమణ చంద్రగిరి ముత్తయ్య నకిరికంటి హరితేజ పొట్టి శ్రీరాజ్ గోసుల వీరబాబు వీరబాబు కుమ్మరి శెట్టి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## లలిత దేవి అవతారంలో దర్శనమిచ్చిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ

**- ఘనంగా దేవి శరన్ నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటుచేసిన ఆలయ కమిటీ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 27 ( నిజం చెప్తుతాం)ఉప్పల్ హెచ్ యం డీవి లేఅవుట్ బాగాయత్ నందు స్వయంభూగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో ఇంచార్జ్ షామీర్పేట రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నయిఆరవ రోజు శనివారం సందర్భంగా అమ్మవారు భక్తులకు లలిత దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారి పూజ అనంతరం మహిళా భక్తులు ఘనంగా లలిత పారాయ%ణ% కుంకుమార్చనలు చేశారు భక్తులకు ఆలయ పూజారి శర్మ సుమన్ శర్మ ఆశీర్వాదాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఇంద్రసేనారెడ్డి మనీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కంచిమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ శామీర్పేట వినోద్ రెడ్డి పొట్లూరు ఉపేందర్ బొమ్మల సుధాకర్ మరిపెడగ రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్ పూజల ప్రభాకర్ రెడ్డి గారి సంజీవరెడ్డి చింతల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ విముక్తికి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు అవిరాళ కృషిచేసిన అలుపెరుగని పోరాట యోధుడు, ఉ ద్యమ జీవి క్రి.శే కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా నివాళు లు అర్పించిన చిలుకనగర్ వాసులతో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈరెల్లి రవీందర్ రెడ్డి



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన కొల్లపూడి యోహాను

హుజూర్ నగర్ సెప్టెంబర్ 27 నిజం చెప్తుతాం న్యూస్ తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ %ఌ% పౌరసరఫరాల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో పేదలకు అండగా సీఎం సహాయనిధి నుంచి తిలక్నగర్ 14వ వార్డుకు చెందిన జడ కోటమ్మకు 60000 వేల రూపాయల చెక్కును వార్డ్ ఇంచార్జ్ కోలపూడి యోహాన్ పెద్దారపు రామకృష్ణ ఇందిరాల రాధ చేతుల మీదుగా అందించడం జరిగిందిలి 14 వ వార్డుకు చెందిన జడ కోటమ్మ, కొన్ని నెలల క్రితం గుండె ఆపరేషన్ జరిగినందున వారి కుటుంబానికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో 60 వేల రూపాయల, సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కును పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ ఆదేశానుసారం, 14వ వార్డ్ ఇంచార్జ్ కోలపూడి యోహాన్, పెద్దారపు రామకృష్ణ, ఇందిరాల రాధా, చేతుల మీదుగా బాధితురాలికి చెక్కును అందించడం జరిగింది, వార్డు అధ్యక్షులు యోహాన్ మాట్లాడుతూ బాధితురాలు దేవీ నవరాత్రుల మాల ధరించడంతో అక్కడకే చెక్కు ఇవ్వడం జరిగిందని ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 14వ వార్డులో 25 చెక్కులకు పైగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బాధితులకు ఇప్పించడం జరిగిందని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, మరియు ఇతర ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందుతున్నందున ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని గౌరవ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి లాంటి గొప్ప నాయకుడు మనకు ఉండటం మన అదృష్టం అని మాట్లాడారఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. పెద్దారపు రామకృష్ణ, ఇందిరాల రాధా, ముప్ప బాబు, పద్మానవు, అంజలి, సరస్వతి, నాగమణి, కోటేశ్వరిలక్ష్మి గౌస్య, చాందిని, రవళి, వెంకటలక్ష్మి, ఎంకమ్మ పాల్గొన్నారు



## బీసీ రిజర్వేషన్ ప్రకటించినందుకు రాష్ట ప్రభుత్వానికి ధన్యవాదాలు

హుజూర్ నగర్ సెప్టెంబర్ 27 నిజం చెప్తుతాం న్యూస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ జీవో విడుదల చేయడం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. శనివారం హుజూర్నగర్ పట్టణంలోని బీసీ భవన్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ జీవో జారీ చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారి ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితంగానే ఈ జీవో విడుదల సాధ్యమైంది అన్నారు. రాబోయే రోజుల్లో బీసీలకు అన్ని రంగాల్లో ప్రభుత్వం సమితి స్థానం కల్పించాలన్నారు. రాజ్యాధికారం లక్ష్యంగా బీసీలు ఐక్యతతో ముందు కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి, రావిసూతల ఇందిరా, గోపాలపురం గ్రామ అధ్యక్షులు కాలువ వెంకటేశ్వరరావు, గ్రామ యూత్ అధ్యక్షులు చేకూరి అశోక్ గౌడ్, కొట్టు శేఖర్ వార్డు అధ్యక్షులు హనీఫ్, శెట్టి శ్రీనివాస్, బండి నాగేశ్వరరావు, కంచర్లకుంట్ల లలిత, కంబాల సీతమ్మ, వినోద్, శాసనాల నాగ శ్రీనివాసరావు, భీమిశెట్టి రవికుమార్ పాల్గొన్నారు



## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డు రిజర్వేషన్లు ఖరారు

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 27 నిజం చెప్తుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలంలో గ్రామాల వారిగా సర్పంచ్ రిజర్వేషన్లు హుజూర్నగర్ ఆర్డీవో ఖరారు చేసినారు ఆ వివరాలు ఇలా ఉన్నాయి అంజలిపురం బీసీ జనరల్ అమరవరం బీసీ జనరల్ శ్రీనివాసపురం బీసీ జనరల్ సీతారాంపురం బీసీ జనరల్ మట్టిగూడెం బీసీ మహిళ రిజర్వేషన్ ఖరారు అయినాయి జనరల్ సీట్లు లక్కవరం ఓసి జనరల్ మహిళ వేపల సింగారం ఓసి జనరల్ బూరుగడ్డ ఓసి జనరల్ ఎస్సీ స్థానాలు కరక్కాల గూడెం ఎస్సీ జనరల్ గోపాలపురం ఎస్సీ జనరల్ లింగగిరి ఎస్సీ మహిళ గా ఈరోజు ఆర్డీవో గారు స్థానిక సంస్థల సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు చేసినారు అలాగే హుజూర్నగర్ మండల ఎంపీటీసీ స్థానాలు అమరవరం బీసీ జనరల్ లక్కవరం బీసీ జనరల్ కర్నాల గూడెం బీసీ మహిళ లింగగిరి ఎస్సీ జనరల్ గోపాలపురం ఎస్సీ మహిళ వేపలసింగారు జనరల్ మహిళ బూరుగడ్డ ఓసి జనరల్ అలాగే వార్డు రిజర్వేషన్లు కూడా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి లావణ్య గ్రామాల వారిగా వార్డు రిజర్వేషన్లు చేసినారు అమరవరం మొత్తం 12 వార్డులు గాని ఎస్సీ రెండు వార్డులు బిసి 5 వార్డులు ఓసి ఐదు వార్డులు అంజలి పురం మొత్తం 8 వార్డులు గానిఎస్సీ రెండు వార్డులు బిసి మూడు వార్డులు ఓసి మూడు వార్డులు గా బూరుగడ్డ మొత్తం 12 వార్డులు గానుఎస్సీ రెండు వార్డులు బిసి 5 వార్డులుఓసి ఐదు వార్డులుగా గోపాలపురం మొత్తం 10 వార్డులు కాదు ఎస్సీ రెండు బీసీ 5 ఓసి మూడు వార్డులుగా కర్నాల గూడెం మొత్తం 10 వార్డులు గాని ఎస్సీ రెండు వార్డులు బిసి 5 వార్డులు ఓసి మూడు వార్డులు లక్కవరం మొత్తం 10 వార్డులు ఎస్సీ నాలుగు వార్డులు బిసి నాలుగు వార్డులు ఓసి రెండు వార్డులుగా లింగగిరి మొత్తం 10 వార్డులు ఎస్సీ మూడు వార్డులు బిసి 5 వార్డులు ఓసి రెండు వార్డులు మట్టిగూడెం మొత్తం 8 వార్డులుఎస్సీ రెండు వార్డులు బిసి నాలుగు వార్డులు ఓసి రెండు వార్డులు సీతారాంపురం మొత్తం ఆరువార్డులు ఎస్సీ 1 వార్డు బీసీ మూడు వార్డులు ఓసి రెండు వార్డులు శ్రీనివాసపురం మొత్తం 10 వార్డులు ఎస్సీ మూడు వార్డులు బీసీ నాలుగు వార్డులు ఓసి మూడు వార్డులు వేపల సింగారం మొత్తం 14 వార్డులు ఎస్సీ మూడు వార్డులు బిసి 5 వార్డులు ఓసి ఆరు వార్డులుగా ఈరోజు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లావణ్య తెలియజేయడం జరిగింది ఈ రిజర్వేషన్లతో రేపు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఈ రిజర్వేషన్ అమలు చేస్తారని వారు చెప్పారు



# సింధు మహిళా కళాశాలలో బతుకమ్మ సంబరాలు...

గండిపేట్, సెప్టెంబర్ 27 (నిజం చెప్తుతాం): బతుకమ్మ దసరా నవరాత్రి ఉత్సవాలలో సందర్భంగా శనివారం మెహిదీపట్నంలోని సింధు మహిళా కళాశాలలో అంగరంగ వైభవంగా బతుకమ్మ, దసరా ఉత్సవాలను నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలతో ఎంతో అద్భుతంగా కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో సింధు మహిళా కళాశాల వ్యవస్థాపకులు ఐ. రామారావు, అధ్యక్షులు జే. వెంకటాచలపతి, సింధు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జే. సంధ్యారాణి, సింధు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె. ప్రమీల రాణి, సింధు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం. నరేందర్ రెడ్డితో పాటు అధ్యాపక బృందాలు అధ్యాపకేతర సిబ్బంది పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






# శ్రీ దుర్గా మాత అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 27 నిజం చెప్తుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఓల్డ్ లింగంపల్లి విలేజ్ లో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా మాత అమ్మవారిని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, స్లమ్‌బీసీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, భాస్కర్ రెడ్డి, అఖిల్, వినయ్, రేవంత్ రాజ్ ముదిరాజ్, భరత్ గౌడ్, కిరణ్ యాదవ్, రేవంత్, సాయి గౌడ్ మరియు హనుమాన్ యూత్ అసోసియేషన్ మెంబర్స్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# బోయినపల్లి వినోద్ కుమార్ ని కలిసిన రవి యాదవ్.





శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 27 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి 106వ డివిజన్లో మన బస్తి బాట కార్యక్రమం గురించి చర్చ, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నా ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి 106వ డివిజన్లో మారబోయిన రవి యాదవ్ నేతృత్వంలో 'మన బస్తి బాట' కార్యక్రమం గురించి వివరంగా చర్చించారు.... మన బస్తి బాట కార్యక్రమం యొక్క విజయాలను వినోద్ కుమార్ అన్నాకి అవగాహన చేసారు, ప్రజల సమస్యల నేరుగా పరిష్కార ప్రక్రియపై చర్చ జరిగింది, వినోద్ కుమార్ అన్నా రవి యాదవ్ యొక్క ప్రయత్నాలను అభినందించారు.. వినోద్ కుమార్ అన్నా మాట్లాడుతూ.. "యువ నాయకులు ఇలా ప్రజల సమస్యలను నేరుగా అవగాహన చేసుకుని పరిష్కరించడం అత్యంత ప్రశంసనీయం. రవి యాదవ్ ఈ సేవా భావన అనుకరణీయం". వినోద్ కుమార్ అన్నా అనుభవం మరియు మార్గదర్శకత్వం మాకు చాలా ఉపయోగపడుతుంది. ప్రజల సేవ మరియు పార్టీ కోసం మేం మా పనిని మరింత ప్రభావవంతంగా చేస్తాము.

# 6వ రోజు శ్రీ లలితత్రిపురసుందరి దేవికి పూజలు చేసిన బిఆర్ఎస్ యువ నాయకులు పోచమోని ప్రవళిక రమేష్ యాదవ్ దంపతులు



కేశంపేట సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం)కేశంపేట మండలం చింతకుంటపల్లి గ్రామంలోని శివ మారుతీ దేవాలయం లో శ్రీ శ్రీ శ్రీ దుర్గామాత అమ్మవారి శరన్నవరాత్రుల 6వ రోజు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అవతరణ లో పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, అలంకరణలు, హారతులతో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దంపతులు పోచమోని ప్రవళిక రమేష్ యాదవ్, కావేరి రాజేందర్ యాదవ్, మాజీ సర్పంచ్ పోచమోని పార్వతమ్మ జంగయ్య యాదవ్, పంతులు వీరుపక్షయ్య, , వట్టెల నరేష్ యాదవ్, నర్సిములు గౌడ్, శ్రీహరి, నందకిషోర్, అక్షయ్ చంద్రతో పాటు యువతులు ఐశ్వర్య, పావని, నందిని, అక్షిత, సాత్విక, పూజ, సంతోష, మనీష పద్మ మరియు భక్తులు జంగయ్య యాదవ్, శ్రీశైలం శివ, రాంచరణ్, విగ్నేష్, కార్తీక్, రంజిత్, మరియు గ్రామ పెద్దలు జంగయ్య యాదవ్, శ్రీశైలం, వెంకటేష్, శివ, గ్రామ మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకోవడంతో ఆలయ పరిసరాలు భక్తిరసమయంగా మారాయి.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయడం పై హర్షం

### షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరక్టర్ త్రిప్పిశెట్టి కర్ణాకర్





షాద్ నగర్ సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం)బీ
గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని బిసి రిజర్వేషన్ ను,నేడు ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సాహసోపేతమైన 42% బీసీ రిజర్వేషన్ ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడంపై షాద్ నగర్ నియోజకవర్గ%శీ% తరపున బీసీ కుల సంఘాల నాయకులు ప్రభుత్వానికి మరియు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య, చెంది తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్ రాజ్ గౌడ్,అగ్గనూరి బస్వం, ఇబ్రహీం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కర్ణకర్ ,గ్రంథాలయ కమిటీ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్,గోద మాధవులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ తాలూక బీసీ సెల్ అధ్యక్షుడు జకారం శేఖర్,బాదేపల్లి సిద్ధార్థ, జాంగారి రవి,విర్లపల్లి నర్సింహులు ఈదులపల్లి నర్సింలు,గంగనమోని సత్తయ్య,అనసూయ,గంద్రాతి సాయి తదితరులు బిసి రిజర్వేషన్ పై హర్షం వ్యక్తం చేశారు.

# అంబర్ పెట్ ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ ముసరాంబాగ్ బ్రిడ్జి వద్ద ముసి నది వరద పరిస్థితిని సమీక్షించారు



అంబర్పేట్: సెప్టెంబర్27( నిజం చెపుతాం ) అంబర్ పెట్ నియోజకవర్గం పరిధిలోని ముసరాంబాగ్ బ్రిడ్జి వద్ద ముసి నది లోకి ఏర్పడిన భారీ వరద ప్రవాహాన్ని ఈ రోజు ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు డీసీపీ బాలస్వామి గారు, అంబర్ పెట్ డివిజన్ కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ కూడా పాల్గొన్నారు. వరద తీవ్రతను దగ్గర నుంచి పరిశీలించిన వారు, ముంపు ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని అడుగడుగునా తెలుసుకున్నారు. బాధితుల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు, వారికి తగిన భోజనం, వసతి మరియు ఇతర అవసరమైన సదుపాయాలు కల్పించేలా అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసే విధంగా మార్గనిర్దేశం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ,"ప్రజల రక్షణ నా ప్రథమ కర్తవ్యం. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యలు పూర్తి స్థాయిలో కొనసాగించడమే కాదు, అవసరమైతే ప్రభుత్వం సహకారంతో మరింత సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నాను. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో స్పందించాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం గంధంగుడ బండ్లగూడ జాగిర్



గండిపేట్, సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం): వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో దేవీ నవరాత్రుల సందర్భంగా శనివారం ఘనంగా చండీ హోమం జరిగింది. 13 అధ్యాయాలతో కూడిన 700 శ్లోకాలు వేద పండితులచే మంత్రోచ్ఛారణలతో నిరాఘాటంగా నాలుగు గంటల పాటు చండీ హోమం జరిగింది. భక్తులు మహిళలు 200 పైగా వర్షాకాలమని లెక్కచేయకుండా యాగంలో పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం లంగర్ హౌస్ నుంచి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భక్తులు ఎంతో సంతోషంగా పాల్గొన్నారు. శ్రీ వాసవి మాత కృప వల్ల భక్తులు తమ తమ కోరికలను నెరవేర్చుకున్నామని గతంలో చండీ హోమంలో పాల్గొన్న భక్తులు వారు సాధించినటువంటి కోరికలను తెలిపారు. వాసవి కన్యకా పరమేశ్వరి కమిటీ సభ్యులందరూ దేవీ నవరాత్రుల్లో ఉదయము, సాయంకాలము వివిధ అవతారంలో వెలిసిన అమ్మవారికి సేవలందిస్తూ వచ్చారు. శనివారం ఉదయం నుంచి చండీ హోమం కార్యక్రమాన్ని పర్యవేక్షించి దిగ్విజయం చేశారు. భక్తులందరూ అన్న ప్రసాదాలు స్వీకరించారు. వేద పండితులు సిద్దేశ్వర్ శర్మ , వరప్రసాద్ శర్మ, సాత్విక్ శర్మ అందరికి తీర్థ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు.

# గత ప్రభుత్వంలో మంజూరైన నిధులతో రోడ్డు పనులు చేయించండి

### - జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు...విజయ్ కుమార్ నాయక్..



మాడ్గుల సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం):మండలంలోని జర్పుల తండా నుండి మక్తతండా వయా ఆర్కపల్లి వరకు బీటి రోడు నిర్మాణానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసి టెండర్ నిర్వహించారు. కాంట్రాక్టర్ సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో పనులు చేపట్టకపోవడంతో ఈ ఏడాది కురిసిన వర్షాలకు ఈ రోడ్డు గుంతల మయంగా మారి ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు జర్పుల విజయ్ కుమార్ నాయక్ తండా వాసులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేసినట్లు ఆయన చెప్పారు. అందుకు సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారి,కాంట్రాక్టర్ తో మాట్లాడి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టే విధంగా కృషి చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారని విజయ్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలు నాయక్, మదీనా నాయక్, జైపాల్ నాయక్, జంగు నాయక్, రాజశేఖర్, రాజ్ కుమార్, శివ తదితరులు పాల్గొనడం జరిగింది.

# షాద్ నగర్ రూరల్ సీఐగా బి. శ్రీనివాస్



షాద్ నగర్ సెప్టెంబర్ 27( నిజం చెపుతాం)బీషాద్ నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బి శ్రీనివాస్ విధుల్లో చేరారు. ఈ సందర్భంగా శనివారం సీఐ శ్రీనివాస్ ను చౌదరిగుడా మండల సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ తదితరులు కలుసుకొని పూల మొక్కను బహుమతిగా ఇచ్చారు. జీడిమెట్ల నుండి బదిలీపై ఇక్కడికి ఆయన వచ్చినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై విజయ్ మాట్లాడుతూ మర్యాదపూర్వకంగా సీఐను కలుసుకున్నట్లు తెలిపారు..

# ఎన్నికలను సజావుగా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలి-అడిషనల్ కలెక్టర్





సెప్టెంబర్ 27 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజాం చెపుతాం) సెప్టెంబర్ 26 నా జరిగిన జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ ఆధ్వర్యంలో జడ్పీటీసీ/ఎంపీటీసీ ఎన్నికల కొరకు నియమించబడిన ఆర్వో, ఏఆర్ఓ. లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం ను ఈరోజు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 140 మంది ఆర్ఓ, ఏఆర్వోలు హాజరు కావడం జరిగింది . ఈ శిక్షణ కార్యక్రమంలో జడ్పీ సీఈవో గోవింద్ , జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న పాల్గొనడం జరిగింది. వారు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, ఇచ్చిన నిబంధనల మాడ్యూల్ ను చక్కగా చదివి, ఎన్నికలను నిబంధనల ప్రకారం ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమన్వయ కర్త లింబాద్రి, మరియు మాస్టర్ ట్రైనర్స్ వందన , రమేష్ లక్ష్మారెడ్డి , నీలి రమేష్ , వినోద్ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.


# కార్వాన్ ధార్మిక ఉత్సవ్ సమితి ఆధ్వర్యంలో వైష్ణవి దేవీ విశాల జాగరణ...





గండిపేట సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం)కార్వాన్ ధార్మిక్ ఉత్సవ్ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి 10 గం ల నుండి మాతా వైష్ణవి దేవి విశాల జాగరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంవత్సరం జాగరణ కార్యక్రమాన్ని సునంద,టింకు దంపతులు నిర్వహించారు. భారీ వర్షాల కారణంగా ఉత్సవ్ సమితి తరపున జాగరణ కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్నీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మదన్ జాదవ్,ప్రేమ్ కుమార్ యాదవ్,జైహింద్,పంబి శ్రీనివాస్ నాయి,గోవింద్ చారీ,జింక కృష్ణ ముదిరాజ్,మురళి కృష్ణ గౌడ్,గోవర్ధన్,నరేందర్ మహాజన్,మహేష్ ముదిరాజ,దీపక్ రాజ్,జవహర్ కామ్లేకర్,అంతారం రాజు,సాయినాథ్,అమిత్ కుమార్,జ్ఞానేశ్వర్,మనోహర్,వేణు నాయి,శంకర్ పద్మశాలి,శ్యామ్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపైనే హెూల్ సేల్ కూరగాయల వ్యాపారస్తుల విక్రయాలు ప్రజలకు తప్పనిసరి తిప్పాలు





### - ట్రాఫిక్ జామ్ తో వాహనదారులకు ఇబ్బందులు
### - పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు

ఇచ్చోడ సెప్టెంబర్ 27,(నిజం చెపుతాం) :మండల కేంద్రంలోని ప్రతిరోజు ఉదయం నాలుగు గంటలకు హెూల్ సేల్ కూరగాయల వ్యాపారస్తులు మెయిన్ రోడ్డు పైనే కూరగాయల వ్యాపారాన్ని నిర్వహిస్తుండడంతో. ట్రాఫిక్ తో పాదాచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా మండల కేంద్రంలో ప్రత్యేకంగా మార్కెట్ లేకపోవడంతో ప్రజలు తిప్పలు తప్పడం లేదు. ఇచ్చోడ మండలం తో పాటు చుట్టుపక్క మండలాలైన నేరడిగొండ, గుడిహాత్నూర్, బజార్ హత్నూర్, సిరికొండ మండలాల రైతులు పండించే కూరగాయలు ప్రతిరోజు ఇచ్చోడ మండల కేంద్రానికి తరలిస్తుంటారు. కాగా, కాగా అటు నిర్మల్ ఇటు అదిలాబాద్ వైపు వెళ్లే రోడ్డుకిరువైపులా హెూల్ సెల్ కూరగాయల వ్యాపారస్తులు కూర్చుంటుండడంతో రోడ్డు కాస్తా ఇరుకుగా మారుతోంది. ఈ దారి వెంటనే వెళుతుంటారు. రోడ్డుపైనే సంత కొనసాగుతుండడంతో కూరగాయలకు వచ్చేవారు, కాలనీలకు వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత పంచాయతీ అధికారులు స్పందించి.. ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటుచేయాలని మండలవాసులు కోరుతున్నారు.

# ప్రశాంతంగా ఓపెన్ పదవ,ఇంటర్ పరీక్షలు

. సెప్టెంబర్ 27 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)ఇంటర్ పదవ పరీక్షలుసెప్టెంబర్ 26 జరిగిన తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యం లో నిర్వహించబడుచున్న ఓపెన్ పదవ, ఇంటర్మీడియట్ పరీక్షలు, తెలంగాణ ప్రభుత్వ పరీక్షల విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డి ఇడి పరీక్షలు నిర్మల్ లో శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం జరిగిన పదవతరగతి పరీక్షల్లో 78 మంది గాను59 మంది హాజరుకాగా, ఇంటర్మీడియట్ పరీక్షలలో 48మంది గాను 44 మంది హాజరయ్యారు. అదేవిధంగా డి ఈడీ పరీక్షలకు 59మంది గాను 55 మంది హాజరయ్యారు. పగలు జరిగిన ఓపెన్ ఇంటర్ పరీక్షలకు లో 10 మంది గాను 5 మంది హాజరయ్యారు పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ముదారపు పరమేశ్వర్ తనిఖీ చేశారు

# ఎంబీబీఎస్ సీటు సాధించిన మారుమూల గ్రామ విద్యార్థిని సన్మానించిన బోథ్ ఎమ్మెల్యే

నేరడిగొండ సెప్టెంబర్ 27(నిజం చెపుతాం) నెరడిగొండ మండలంలోని కొరటికల్ బి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ కుమార్తె బర్దవాల్ పూజ ఇటీవల వెలువడిన ఎంబీబీఎస్ ఫలితాల్లో సీటు సాధించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఈరోజు కొరటికల్ గ్రామంలో గల వారి నివాసంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలోని పల్లెటూరులో పుట్టి ఎంబిబిఎస్ సీట్ సాధించినందుకు గర్వంగా ఉందని కొనియాడారు ముందు ముందు కూడా ఇలాగే ఉన్నత చదువుల్లో విద్యార్థిని విద్యార్థులు రాణించాలని గ్రామ పేరును మండల పేరును నిలపెట్టాలని అన్నారు. వీరి వెంట బి ఆర్ ఎస్ నాయకులు నానక్ సింగ్, సాబ్లే ప్రతాప్, మంగల్ సింగ్, శ్రీనివాస్, సాబ్లే సంతోష్,



అనిల్ యాదవ్, రాథోడ్ సురేందర్, గులాబ్, మెర్సింగ్, ముత్యం, రాజు, విజయ్, నజీర్, మెర్బాన్, గులాబ్ సింగ్, చందర్ సింగ్, దశరత్, ధరమ్ సింగ్, సుందర్ సింగ్ తదితరులు ఉన్నారు.లి

# కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్ సెప్టెంబర్ 27,(నిజం చెపుతాం) బోథ్ మండల కేంద్రంలో నీ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భంగా బోథ్ మండలంలోని దన్నూర్( బి )గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శనివారం మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ అడుగుజాడల్లో నడవాలని ఆయనలో ఉన్న ఉద్యమ స్ఫూర్తిని అందరం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యుత్ ఘాతానికి గురై ఆవు మృత్యువాత

జన్నారం,సెప్టెంబర్ 27,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆవు మృత్యువాత పడింద.వివారాల్లోకి వెళితే కొత్తపేట గ్రామంలోని గ్రామ పంచాయతీ పరిధిలో గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద మాలావత్ చంద్రు నాయక్ చెందిన ఆవు ట్రాన్స్ఫార్మర్ కి వైర్లకు తగిలి మృతి చెందింది.కవ్వాల్ కొత్తపేట గ్రామాల్లో వరుస విద్యుత్ ఘటనలు జరుగుతూనే ఉన్నాయి.ఈ నిర్లక్ష్యం విద్యుత్ అధికారులదే అని గ్రామస్తులు అంటున్నారు.విద్యుత్ డీటీఆర్ ల చుట్టూ కంచె ఏర్పాటు



చేయాలని అంటున్నారు.ఆవు విలువ 25 వేలుగా ఉంటుందని బాధితుడు వాపోయాడు.ఆవు రోజుకి 3 నుంచి 4 లీటర్ల పాలు ఇస్తుందని ఆయన అన్నారు.ప్రభుత్వం ఆయనకు న్యాయం చేయాలని బాధితుడు చంద్రు నాయక్ కోరుతున్నాడు.

# లక్షెట్టిపేట కోర్టు ఈజీపీ గా భాద్యతలు స్వీకరించిన సంతోష్ కు ఘన సన్మానం

జన్నారం,సెప్టెంబర్ 27,(నిజం చెపుతాం న్యూస్) మారుమూల గిరిజన తండా నుంచి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమితులై నూతనంగా భాద్యతలు స్వీకరించిన బాణావత్ సంతోష్ ను ఈరోజు మండల కేంద్రంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు జాడి గంగాధర్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లు పేరం మానస-శ్రీనివాస్,జక్కు భూమేష్,గుర్రం శిరీష-గోపాల్ రెడ్డి,నైనాల తిరుపతి,గంగాధర్ గౌడ్,లక్ష్మీ బాయి-కలిరామ్, ఆత్రం హన్మంతరావు,కుదిరే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ సెప్టెంబర్ 27(నిజం చెపుతాం)
నెరడిగొండ మండలంలోని బొందిడి గ్రామంలో నిర్వహించిన శ్రీ రామారావు మహరాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా లింబా మహరాజ్ తో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ తాను చిన్నప్పటి నుండి రామారావు మహరాజ్ భక్తుడినని రామారావు మహరాజ్ అడుగుజాడల్లో నడుస్తానని అన్నారు.గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్.





సెప్టెంబర్ 27 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం).బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో బీజేపీ లో చేరికనిర్మల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తోట సురేందర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతున్న తరుణంలో, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకోసం తీసుకుంటున్న విపవాత్మక నిర్ణయాలు చూసి భారతీయ జనతా పార్టీ వైపు ఆకర్షితులు అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ నాయకులు సుంకరి సాయి, తాజా మాజీ కౌన్సిలర్లు నరేందర్, నవీన్, సాదం అరవింద్, భూపతి రెడ్డి, నాయకులు నారాయణ రెడ్డి, ఆనంద్, నరేష్, శ్రావణ్, గంజి రాజు, భరత్, ఒడ్నాల రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేరడిగొండలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ ప్రత్యేక వైద్య శిబిరం

నేరడిగొండ సెప్టెంబర్27(నిజం చెపుతాం)నేరడిగొండ మండలం లోని పీహెచ్సీ లో స్వస్త్ నారీ సశక్త్ పరివార కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు డిఎంహెచ్ ఓ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ అక్టోబర్ 2వరకు నిర్వహించనున్న స్పెషల్ మెడికల్ క్యాంపును డెంటల్ మరియు అస్తమిక్ ఈ ఎన్ టి సమస్యలతో బాధపడుతున్న వారు ఇట్టి మెడికల్ క్యాంపును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు సీజనల్ వ్యాధులు రాకుండా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతను పాటించాలని సూచించారు ఇందులో డాక్టర్ సద్దాం, సంతోష్ సూపర్వైజర్ డాక్టర్ స్వర్ణలత, హెల్త్ అసిస్టెంట్ సాయన్న,




జగదీశ్వర్ రెడ్డి నరేందర్, అసిస్టెంట్ భాస్కర్, ఏఎన్ఎంలు తదితరులు ఉన్నారు

# త్రిబుల్ ఐటీ లో విజయదశమి ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు



సెప్టెంబర్ 27 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)ఆర్జీయూకేటీలో ఆయుధపూజ యంత్రాలకు ప్రత్యే పూజలు విజయదశమి వేడుకల సందర్భంగా ఆర్జీయూకేటీ బాసరలోని వివిధ విభాగాల పరిశోధనాలయాలలో ఆయుధపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.పరిశోధనాలయంలో పూజలు శాస్త్రోక్తంగా జరిపారు. పూజల అనంతరం పురోహితులు వేదమంత్రాలతో పూజించిన అక్షతలు, జలాన్ని ల్యాబ్ పరికరాలు, యంత్రాలపై చల్లారు. ఉపకులపతి ప్రొ. ఎ. గోవర్ధన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆయుధపూజ అనేది జీవితంలో అంతర్భాగమైన పరికరాలు, సాధనాలను పూజించే రోజు అని తెలిపారు. ఈ రోజున ప్రజలు తమ పనిముట్లను శుభ్రం చేసి అలంకరించి, తమ పనిలో విజయం, శ్రేయస్సు కోసం దైవిక ఆశీర్వాదాలు కోరుతూ పూజలు నిర్వహిస్తారని చెప్పారు. ఆర్జీయూకేటీ వంటి పెద్ద విద్యాసంస్థలలోని భారీ పరిశోధనాలయాలు, యంత్రాలు నిరంతరం పనిచేస్తుంటాయి కాబట్టి, సంవత్సరానికి ఒకసారైనా వాటిని శుభ్రపరిచే అవకాశం ఈ సందర్భంగా దొరుకుతుందని పేర్కొన్నారు.ఓఎస్డీ ప్రొ. ఇ. మురళి దర్శన్ మాట్లాడుతూ, సాధారణంగా ఆయుధపూజను నవమి నాడు జరుపుతారని, అయితే ఆర్జీయూకేటీ బాసరకు దసరా సెలవులు ప్రకటించినందున ముందస్తుగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఆయుధ పూజ రోజున సరస్వతీ, దుర్గా, లక్ష్మీ పూజలు చేయడం వల్ల విజ్ఞానం, వివేకం, ధైర్యం, ఆయురారోగ్యాలు, సుఖసంపదలు చేకూరుతాయని వివరించారు. పరిశోధనాలయాలలోని భారీ యంత్రాలతో నిరంతరం పనిచేసే సిబ్బందికి మేలు కలగాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలలో ఉపకులపతి ప్రొ. ఎ. గోవర్ధన్, ఓఎస్డీ ప్రొ. ఇ. మురళి దర్శన్, ఇతర బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# లోకేశ్వరం మండల గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### -అధ్యక్షులుగా ఎర్రోళ్ల స్వామి గౌడ్ ఏకగ్రీవం

లోకేశ్వరం, సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం) లోకేశ్వరం మండలం కౌండిన్య గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని గౌడ సంఘం నందు శనివారం మండల సంఘ సభ్యులు సమావేశం ఏర్పాటు చేసుకొని కౌండిన్య గౌడ సంఘం మండల అధ్యక్షులుగా ఎర్రోళ్ల స్వామి గౌడ్(ధర్మోరా), గౌరవ అధ్యక్షులుగా ఇలాసారం రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా బాల పవన్ గౌడ్ (గడ్చుందా), ప్రధాన కార్యదర్శిగా హరి గౌడ్(నగర్), కార్యదర్శిగా కైరి సాగర్ గౌడ్(బిలోలి), కోశాధికారిగా కొర్రోళ్ల రామా గౌడ్, సలహాదారులుగా భూమా గౌడ్, నర్సా గౌడ్, నాగేష్ గౌడ్ లను సంఘ సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన స్వామి గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్న గౌడ సోదరులందరికీ ధన్యవాదాలు తెలిపారు. తన వంతుగా గౌడ సోదరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ సంఘ పటిష్టతకు పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## దుర్గదేవిని దర్శించుకున్న శివానంద భారతి - శాంతి మాత అమ్మవారు

నేరడిగొండ సెప్టెంబర్ 27(నిజం చెపుతాం)నేరడిగొండ మండలం లోని కుమారి గ్రామం లో దుర్గదేవి యజ్ఞంకార్యక్రమం జరుగుతుండగా కౌఠ గ్రామం శబరీ మాత ఆలయానికి వెళ్లి వస్తున్న మునేరాబాద్ శివానంద భారతి మరియు శాంతి మత అమ్మ ని చుసిన దుర్గ మత భక్తులు స్వామిని దర్శనం కోసం ఆగమనడంతో భక్తుల మాట కాదనకుండా కారు లోంచి దిగిన శివానంద భారతి మరియు శాంతి మాత అమ్మవారు ముందుగా యజ్ఞ గుండాలకు పూజలు చేసి దుర్గాదేవిని దర్శించుకున్నారు దుర్గా కమిటీ వారు శివానంద భారతి స్వామీజీ మరియు శాంతి మాత అమ్మవార్లకు శాలువాతో సన్మానించారు అనంతరం శివానంద భారతి స్వామీజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా తల్లిదండ్రులను అత్తమామలను చిన్నలను పెద్దలను దైవభక్తితో చూడాలని దైవ మార్గంలో నడవాలని భగవద్గీతను చదవాలని సూచించారు ఇందులో దుర్గామాత సభ్యులు చైర్మన్ మండల్ ప్రవీణ్, వైస్ చైర్మన్ పుర్రె నితిన్, క్యాషియర్ పిట్ల శీను, రైటర్ వొర్స సాయి కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ వొర్స రాజు యాదవ్. పిఎసిఎస్ చైర్మన్ మందుల రమేష్, వొర్స భూమన్న. బండారి శ్రీనివాస్.రాజేశ్వర్. ఆడెపు రవి. ఎలేటి రాకేష్ రెడ్డి మండల్ నవీన్. వొర్స రాజు, అగ్గు రమేష్,తదితరులు ఉన్నారు



# ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న మద్యం బెల్ట్ షాపులను వెంటనే తీసివేయాలి



ఇచ్చోడ సెప్టెంబర్ 27,(నిజం చెపుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న బెల్ట్ షాపులు చట్టానికి విరుద్ధంగా నడుపుతున్నారని ఆత్రం మహేందర్ శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఏజెన్సీ పిశా చట్టానికి విరుద్ధంగా విచ్చలవిడిగా నడుస్తున్న మద్యం బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తున్నాం హెచ్చరిస్తున్నామని ఆయన తెలిపారు. జనరల్ ప్రాంతమైన ఆడేగామ(కే) గ్రామ పంచాయతీలు లో పరిమిషన్ లేకుండా వైన్ షాపులు మద్యం దుకాణాలను పెట్టారు.ఇచ్చోడ గ్రామపంచాయతీ పరిమిషన్ లేకుండా కూడా బెల్ట్ షాపులు నడుపుతూన్నారు.ఎక్సైజ్ అధికారులు, అదేవిధంగా పోలీసులు కూడా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతం అయిన ఇచ్చోడ లో ఉన్న మద్యం బెల్ షాపులను వెంటనే తీసివేయలని అధికారులను కోరుతున్నాం. లేనియెడల ఆదివాసి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పెద్దన ఎత్తున ధర్నాతో పాటు ఆందోళన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ అధ్యక్షులు ఆత్రం మహేందర్ ,మేస్త్రం శంభు, నైతం శేఖర్ ,తోటి సంఘుల, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు జిల్లా అధ్యక్షులు, చాకటి పవన్, రాష్ట్ర కార్యదర్శి, కాట్లే విట్టల్ ,సెంట్రల్ సహకార కార్యదర్శి, తుడుం దెబ్బ, గణపతి, సాయి కుమార్, దత్తు, చంద్రకాంత్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఏ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్ట ను పట్టివేత

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ సెప్టెంబర్ 27నిజాంసాగర్ మండల కేంద్రంలో పెద్దా ఆరేపల్లి గ్రామ శివారులో స్మశాన వాటిక వద్ద మంజీర నది ఒడ్డున అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను ముగ్గురీ మీద నిజాంసాగర్ పోలీస్ సిబ్బంది పట్టుకుని కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లారు మరియు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ హనుమతుల్లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు చట్టప్రకారం శిక్ష అనుభవించవలసింది శివకుమార్ హెచ్చరించారు



## శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం





ఆత్మకూర్(ఎం) సెప్టెంబర్ 27(నిజం చెపుతాం) ఆత్మకూర్ గ్రామ పంచాయతీ ఫంక్షన్ హాల్‌లో శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో, సంధ్య మల్టీ స్పెషాలిటీ మరియు డెంటల్ హాస్పిటల్ భువనగిరి, రాయల్ డయాగ్నోస్టిక్స్, బయోమేల్, గ్యాప్మెడ్, బోర్న్ వే వారి సహకారంతో మెగా ఉచిత సాధారణ మరియు దంత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,బిఆర్ ఎస్ మండల మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,తాజా మాజీ ఎంపీటీసీ యాస కవిత,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య ,బండారీ సత్యనారాయణ,మురారీశెట్టి మల్లేశం గార్లు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించి, గ్రామీణ ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అభినందించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలు నిత్యజీవితంలో అనేక రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నప్పటికీ అందరికీ సకాలంలో వైద్య సేవలు అందడం కష్టసాధ్యమవుతోంది. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయి. వైద్య సేవలను సమాజానికి చేరువ చేస్తున్న సంధ్య మల్టీ స్పెషాలిటీ మరియు డెంటల్ హాస్పిటల్తో పాటు సహకరిస్తున్న సంస్థలకు అభినందనలు తెలియజేస్తున్నా అని పేర్కొన్నారు.ఈ శిబిరంలో సుమారు 500 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు, రక్తపరీక్షలు నిర్వహించగా, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ముఖ్యంగా దంత వైద్య విభాగంలో అనేక రోగులు లబ్ధి పొందారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డా. సాయికిరణ్, డా. సుధీర్ రెడ్డి, హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ కర్తాల శ్రీనివాస్, బయోమెల్ ఎం.డి సిద్ధులు, హాస్పిటల్ సిబ్బంది గంధమల్ల మధు, నరేష్, శిరీష, సౌమ్య, శృతి, గాయత్రి, రాజేష్ తదితరులు పాల్గొని సేవలందించారు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శిబిరానికి హాజరై వైద్య సేవలు పొందడం విశేషం. స్థానికులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసించి, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం జరగాలని కోరారు ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ సభ్యులు దిగోజు శ్రీనివాస చారి, ఎండీ అజీమ్, మొలుగూరి సత్యనారాయణ, యాస గోవర్ధన్ రెడ్డి,పంజాల కాశీనాథ్,మజ్జిగ వెంకన్న,కోరే అశోక్, లోడి రవి,మజ్జిగ శ్రీశైలం,పంజాల మధు,యాస శ్రీకాంత్,మరాఠీ శ్రీశైలం,లోడి నిఖిల్,మల్ల క్రాంతి, కోరే మహేష్,పంజాల రాజు,పంజాల వివేకానంద, లోడి మహేష్,నాతి వినయ్,కోరే హరీష్,లోడి మణికంఠ,ఎండీ యూనుస్,చేపూరు సోమేశ్వర్ సాయి, లోడి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సాదువెల్లిలో అన్నప్రసాద కార్యక్రమం





యాదగిరిగుట్ట,సెప్టెంబర్27(నిజంచెపుతాం) మండలంలోని సాధువెల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గా మాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు అమ్మవారు కాత్యాయనీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.అనంతరం నిర్వాహకులు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## . కొత్తగూడ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో బతుకమ్మ సంబరాలు





కొత్తగూడ మండల రిపోర్టర్, సెప్టెంబర్ 27 నిజం న్యూస్

కొత్తగూడ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆవరణలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మురళి నాయక్ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, ఆశా వర్కర్లు, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆసుపత్రి ప్రాంగణంలో పూలతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ సిబ్బంది పాటలు పాడుతూ, నృత్యాలతో ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ సాంప్రదాయ పండుగలలో బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉందని, మహిళల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మురళి నాయక్ అన్నారు.ఈ వేడుకల్లో పాల్గొన్న అందరూ మహిళా శక్తి, సంప్రదాయ విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు.

## వైయస్సార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు వెంటనే క్షమాపణ చెప్పాలి

**జీకే వీధి మండలంలోని వైసీపీ నాయకులు.**

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా సెప్టెంబర్ 27 చెప్పాలిఅసెంబ్లీలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై హిందూపురం ఎమ్మెల్యే సినీ నటుడు నందమూరి బాలకృష్ణ అనుచిత వ్యాఖ్యలు చేయటంపై జీకే వీధి మండలంలోని వైసీపీ నాయకులు ఘాటుగా స్పందించారు. హిందూపురం ఎమ్మెల్యే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలా అనుచిత వ్యాఖ్యలు చేయడం భావ్యం కాదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు



లకవరపేట సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్, వైసిపి సీనియర్ నాయకులు మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, వైసిపి నాయకులు కొర్ర బాబీ, గిరి పాల్గొని హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ క్షమాపణలు చెప్పాలని పత్రికా ముఖంగా కోరారు.

## పొనుగోటి కృష్ణా రావు మృతి బాధాకరం

**- కృష్ణా రావు మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు**

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్**

డిండి సెప్టెంబర్ 27, నిజంచెపుతాం:డిండి మండలం సింగరాజుపల్లి బి ఆర్ యస్ సీనియర్ నాయకులు పొనుగోటి కృష్ణా రావు మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.నేడు కృష్ణా రావు మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కృష్ణా రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కృష్ణా రావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.



ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యపు రావు, సింగరాజుపల్లి మాజీ సర్పంచ్ పొనుగోటి రవీందర్ రావు, తదితరులు ఉన్నారు.

## ముత్యాల జగత్ రెడ్డి మృతి బాధకరం

**- ముత్యాల జగత్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు**

**- ముత్యాల జగత్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులకు పరామర్శించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్**

డిండి సెప్టెంబర్ 27, నిజంచెపుతాం:డిండి మండలంలోని చెరుకుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల శశిధర్ రెడ్డి గారి తండ్రి ముత్యాల జగత్ రెడ్డి మరణించిన విషయం తెలుసుకొని నేడు చెరుకుపల్లి స్వగృహంలో ముత్యాల జగత్ రెడ్డి గారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ వారితో పాటు ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## బరేలీలో రాళ్ల దాడి.. 1700 మందిపై కేసు.. మత గురువు నిర్బంధం

**- బరేలీలో హింసాత్మకంగా మారిన నిరసన ప్రదర్శనలు**

**- 'ఐ లవ్ మహమ్మద్' ప్రచారానికి మద్దతుగా ర్యాలీ**

**- పోలీసులపైకి దూసుకొచ్చిన ఆందోళనకారులు**

ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో నిన్న ప్రార్థనల అనంతరం చెలరేగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ నిరసనలకు పిలుపునిచ్చిన స్థానిక మత గురువు, ఇత్తెహాద్-ఎ-మిల్లత్ కౌన్సిల్ చీఫ్ అయిన తౌకీర్ రజాను పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. 'ఐ లవ్ మహమ్మద్' ప్రచారానికి మద్దతుగా ఆయన చేసిన ఓ వీడియో పిలుపుతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసినట్లు అధికారులు తెలిపారు.ఓ పోస్టర్ వివాదం నేపథ్యంలో గత కొన్ని వారాలుగా చెలరేగుతున్న ఆందోళనల్లో భాగంగా శుక్రవారం బరేలీలో భారీ ప్రదర్శన చేపట్టారు. అయితే, ఈ ర్యాలీ కొద్దిసేపటికే హింసాత్మకంగా మారింది. నిరసనకారులు పోలీసులపై రాళ్ల దాడికి పాల్పడటంతో, వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ ఘర్షణలో సుమారు 10 మంది పోలీసు సిబ్బందికి గాయాలైనట్లు అధికారులు వెల్లడించారు.ఈ ఘటనల తర్వాత తౌకీర్ రజా ఇంటి వద్ద భారీ సంఖ్యలో జనం గుమికూడి నినాదాలు చేశారు. దీంతో శాంతిభద్రతల దృష్ట్యా



పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ హింసాత్మక ఘటనలకు సంబంధించి ఇప్పటివరకు ఎనిమిది మందిని అరెస్ట్ చేయగా, 50 మందికి పైగా అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించడం, పోలీసులపై దాడి, అల్లర్లకు పాల్పడటం వంటి సెక్షన్ల కింద మొత్తం 1700 మంది గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు అధికారులు స్పష్టం చేశారుపరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు, సాధారణ జనజీవనానికి భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు స్థానిక యంత్రాంగాన్ని ఆదేశించారు. దేశంలోని పలు ప్రాంతాల్లో ఇలాంటి ప్రదర్శనలే జరిగినట్లు సమాచారం.

## అంపైర్ ఔటిచ్చాడు, రనౌట్ కూడా అయ్యాడు.. అయినా బ్యాటర్ నాటౌట్.. ఆసియాకప్‌లో విచిత్రం!

ఆసియా కప్‌లో భాగంగా గత రాత్రి భారత్, శ్రీలంక మధ్య జరిగిన మ్యాచ్‌లో ఒక విచిత్రమైన సంఘటన చోటుచేసుకుంది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్ ఫలితం సూపర్ ఓవర్‌కు దారితీయగా, అందులో శ్రీలంక బ్యాటర్ దాసున్ శనక స్పష్టంగా రనౌట్ అయినా, క్రికెట్ నిబంధనల కారణంగా నాటౌట్‌గా నిలిచాడు. ఈ ఘటన ఆటగాళ్లతో పాటు అభిమానులను కూడా తీవ్ర గందరగోళానికి గురిచేసింది.సూపర్ ఓవర్‌లో అర్షదీప్ సింగ్ బౌలింగ్ చేస్తుండగా నాలుగో బంతికి ఈ డ్రామా నడిచింది. అర్షదీప్ వేసిన యార్కర్‌ను శనక ఆడటంలో విఫలమయ్యాడు. బంతి కీపర్ సంజూ శాంసన్ చేతుల్లోకి వెళ్లగా, బౌలర్ క్యాచ్ కోసం అప్పీల్ చేశాడు. అంపైర్ గాజీ సోహెల్ వేలెత్తడంతో శనక ఔటయ్యాడు. అయితే, అదే సమయంలో శనక పరుగు తీయడానికి ప్రయత్నించాడు. వెంటనే అప్రమత్తమైన శాంసన్ బంతిని నేరుగా వికెట్లకు కొట్టాడు. అప్పటికి శనక క్రీజుకు చాలా దూరంలో ఉన్నాడు.దీంతో శ్రీలంక ఇన్నింగ్స్ ముగిసిందని అంతా భావించారు. కానీ, ఇక్కడే క్రికెట్ నిబంధనలు అమల్లోకి వచ్చాయి. అంపైర్ క్యాచ్ ఔట్ అని వేలెత్తిన వెంటనే బంతి 'డెడ్ బాల్'గా మారుతుంది. శనక వెంటనే ఆ నిర్ణయాన్ని రివ్యూ కోరాడు. అల్ట్రాఎడ్జ్‌లో బంతి బ్యాట్‌కు తగలలేదని తేలడంతో, అంపైర్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. బంతి డెడ్ బాల్ అయిన తర్వాత జరిగిన రనౌట్ చెల్లదని ప్రకటించారు. దీంతో రనౌట్ ప్రమాదం నుంచి శనక అదృష్టవశాత్తూ బయటపడ్డాడు.ఈ ఘటనపై భారత మాజీ ఆల్ రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ సోషల్ మీడియాలో స్పందిస్తూ "అంపైర్



క్యాచ్ ఔట్ ఇచ్చిన వెంటనే బంతి డెడ్ అవుతుంది. అందుకే శనక రనౌట్ నుంచి తప్పించుకున్నాడు" అని వివరించాడు. అయితే, ఆ తర్వాతి బంతికే శనకను అర్షదీప్ ఔట్ చేయడంతో శ్రీలంక సూపర్ ఓవర్‌లో కేవలం రెండు పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తొలి బంతికే మూడు పరుగులు చేసి జట్టుకు విజయాన్ని అందించాడు.అంతకుముందు జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, అభిషేక్ శర్మ (61) మెరుపు ఇన్నింగ్స్‌తో 20 ఓవర్లలో 202 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో పాతుమ్ నిస్సంక (107) అద్భుత శతకంతో చెలరేగడంతో శ్రీలంక కూడా సరిగ్గా 202 పరుగులే చేయగలిగింది. దీంతో మ్యాచ్ టైగా ముగిసి సూపర్ ఓవర్‌కు దారితీసింది.



# పూరి-సేతుపతి టైటిల్‌ టీజర్‌ ఎల్లుండే




డాషింగ్‌ డైరెక్టర్‌ పూరి జగన్నాథ్‌, వెర్సటైల్‌ యాక్టర్‌ విజయ్‌ సేతుపతి తొలిసారి ఓ పాన్‌-ఇండియా సినిమా కోసం చేతులు కలిపిన సంగతి తెలిసిందే. 'పూరి-సేతుపతి' అనే వర్కింగ్‌ టైటిల్‌తో ప్రచారంలో ఉన్న ఈ ప్రాజెక్ట్‌ను జెబి మోషన్‌ పిక్చర్స్‌ జేబీ నారాయణ్‌ రావు కొండ్రోల్లా కొలాబరేషన్‌ లో పూరి కనెక్ట్స్‌ బ్యానర్‌పై పూరి జగన్నాథ్‌ నిర్మిస్తున్నారు. చార్మీ కౌర్‌ సమర్పిస్తున్నారు. ఈ సినిమా గురించి తాజాగా మేకర్స్‌ బిగ్గెస్ట్‌ అప్డేట్‌ ఇచ్చారు.డైరెక్టర్‌ పూరీ జగన్నాథ్‌ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్‌ 28న ఈ సినిమా టైటిల్‌, టీజర్‌ రిలీజ్‌ చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రంలో సంయుక్త మీనన్‌ కథానాయికగా నటిస్తోంది. టబు, విజయ్‌ కుమార్‌ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ట్రూ పాన్‌-ఇండియా ఎంటర్‌టైనర్‌గా దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ ఐదు భాషలలో విడుదల కానుందీ చిత్రం.

## ఇవి ఏఐ కాదు.. నిజమైన ఫొటోలే

సాయిపల్లవి బికినీలో ఉన్న ఫొటోలు ఇటీవల సోషల్‌మీడియాను షేక్‌ చేశాయి. ఆ ఫొటోలు చూసీచూడగానే చాలా మంది నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ఇదిగో సాక్ష్యాలంటూ కొన్ని పోస్టులు కనిపించాయి. కానీ, అవి నిజం కాదంటూ మెజారిటీ ఫ్యాన్స్‌ కొట్టిపారేశారు. ఇదంతా ఎంతవరకు నిజమో తెలియదు. ఎందుకంటే సాయిపల్లవి అధికారిక ఖాతా నుంచి విడుదలైన ఫొటోలు కాదు. ఔను, అవన్నీ ఫేక్‌ అని, ఏఐ మాయ అని సాయిపల్లవి పెట్టిన తాజా పోస్టు తేల్చేసింది.శుక్రవారం ఓ ట్రిప్‌నకు సంబంధించిన వీడియోను సాయిపల్లవి సోషల్‌మీడియాలో పంచుకుంది. దానికి 'పైన కనిపిస్తున్న ఫొటోలు ఏఐ కాదు.. నిజమైనవే' అంటూ తనదైన శైలిలో స్పందించింది. అంటే, తాజా ఫొటోలు నిజమైనవని చెప్పడం ద్వారా బికినీ ఫొటోలు ఏఐ అని పరోక్షంగా క్లారిటీ ఇచ్చి రచ్చకు తెరదించింది

# రెండు షూటింగులూ ఒకేసారి



టాలీవుడ్‌ స్టార్‌ విజయ్‌ దేవరకొండ ఇటీవల 'కింగ్‌డమ్‌'తో ప్రేక్షకుల ముందుకొ చ్చారు. ఈ సినిమాకు మిశ్రమ స్పందన లభించటంతో ఈ రౌడీ హీరో తన రాబోయే ప్రాజెక్టులతో మంచి కమ్‌బ్యాక్‌ ఇచ్చేలా ప్లాన్‌ చేస్తున్నారు. ఆయన ఇప్పుడు రాహుల్‌ సాంకృత్యన్‌ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. రాహుల్‌ ఇంతకు ముందు విజయ్‌ హీరోగా నటించిన 'టాక్సీవాలా' చిత్రం తో డైరెక్టర్‌గా పరిచయమయ్యారు. ఆ తర్వాత నాని కథానాయకుడిగా 'శ్యామ్‌ సింగరాయ్‌'తో మరో హిట్‌ అందుకు న్నారు.ఇప్పుడు విజయ్‌ దేవరకొండతో మూడో సినిమా చేస్తున్నారు. విజయ్‌ హీరోగా నటిస్తున్న 14వ సినిమా కాగా, ఇది 1854 మధ్యకాలంలో జరిగే కథ అని తెలుస్తోంది. వీడీ14' అనే వర్కింగ్‌ టైటిల్‌తో ఈ ప్రాజెక్టును మైత్రీమూవీ మేకర్స్‌ రూపొందిస్తోంది. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా ఇప్పటికే పట్టాలెక్కడం.. ఓ షెడ్యూల్‌ పూర్తి చేసుకోవడం చకచకా జరిగిపో యాయి. ఇప్పుడు టీమ్‌ రెండో షెడ్యూల్‌కు సిద్ధమవుతోంది. ఈ షెడ్యూల్‌ ఈ నెలాఖరులో లేదా అక్టోబర్‌ మొదటి వారంలో ప్రారంభం కానుందిహైదరాబాద్‌లో వేసిన ప్రత్యేక సెట్‌లో చిత్రీకరణ జరపనున్నట్టు సమాచారం. ఇదిలా ఉండగా విజయ్‌ దేవరకొండ.తాను లైన్‌లో పెట్టిన మరో సినిమా గురించి ఇప్పుడు నెట్టింట ఓ ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. రవికిరణ్‌ కోలా దర్శకత్వంలో ఓ సినిమాకు గ్రీన్‌సిగ్నల్‌ ఇవ్వగా.. దసరా సందర్భంగా అక్టోబర్‌ 2న దీనికి ముహూ ర్తం ఖరారు చేశారట. ఈ సినిమా షూటింగ్‌ కూడా అక్టోబర్‌ లేదా నవంబర్‌ నుంచి ప్రా రంభిస్తారట. అం టే, ఈ రౌడీ హీరో రెండు సినిమాలనూ సమాంతరంగా పూర్తి చేయాలన్న పక్కా ప్లాన్‌తో ముందుకెళ్తున్నారని తెలుస్తోంది.

# విజువల్స్‌తో కట్టిపడేసేలా అవతార్‌ 3

హాలీవుడ్‌ దిగ్గజ దర్శకుడు జేమ్స్‌ కామెరూన్‌ తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం 'అవతార్‌'. ఈ ఫ్రాంచైజీ నుంచి మూడోభాగంగా రూపుదిద్దుకుంటోంది 'అవతార్‌: ఫైర్‌ అండ్‌ యాష్‌'. ఇప్పటికే ఈ మూవీ ట్రైల ర్‌ విడుదలై, సినిమాపై అంచనాలు పెంచేలా చేసింది. తాజా గా మరో ట్రైలర్‌ శుక్రవారం రిలీజ్‌ అయింది. ఈ ట్రైలర్‌ తెలుగు వెర్షన్‌లోనూ రూపొందించటం అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని రేకెత్తించింది. కామెరూన్‌ ఈసారి యాష్‌ పీపుల్‌ అనే భయంకరమైన అగ్ని గిరిజన తెగను పరిచయం చేశారు.ఇది అగ్నిని ఆరాధిస్తూ.. భీకరమైన యుద్ధానికి సిద్ధపడే తెగగా పరిచయం చేశారు. 'ఇది ఈ లోకంలో అన్నిటికంటే స్వచ్ఛమైనది.. కొండల మీద అగ్గి పుట్టింది. అది మా కోనల్ని బూడిద సేసింది. కాపాడమని మావాళ్లు మొత్తుకున్నారు. కానీ ఎవా పలుకలేదు' అంటూ ప్రారంభమైన ఈ ట్రైలర్‌లో డైలాగులు ఆసక్తిని రేకెత్తించేలా ఉన్నాయి. 'నాన్న ఎప్పుడూ ఏమంటాడు..?', 'సల్లీస్‌ ఎప్పుడూ కలిసే ఉండాలి', 'అది కాదు ఇంకోటి..', 'సల్లీస్‌ ఓటమి ఒప్పుకోరు' వంటి డైలాగులు ఆకట్టుకుంటాయి. డిసెంబర్‌ 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది.





## ఓజీ టికెట్‌ ధరలు పెంచడానికి వీల్లేదన్న హైకోర్టు డివిజన్‌ బెంచ్‌

పవన్‌కల్యాణ్‌ నటించిన 'ఓజీ' సినిమా నిర్మాతలకు హైకోర్టు మరోసారి షాకిచ్చింది. ఈ సినిమా టికెట్‌ ధరల పెంపుపై హైకోర్టులో శుక్రవారం వాదనలు ముగిశాయి. డివిజన్‌ బెంచ్‌లో మూవీ యూనిట్‌ తరఫున సీనియర్‌ న్యాయవాది నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. రివ్యూ పిటిషన్‌పై ఇరు వర్గాల వాదనలు విన్న కోర్టు.. టికెట్‌ ధరలు పెంచడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఇటీవల సింగిల్‌ బెంచ్‌ ఇచ్చిన ఆదేశాలే కొనసాగుతాయని సూచించింది. టికెట్‌ రేట్ల పెంపునకు అనుమతి ఇవ్వడా నికి కారణాలు తెలియజేస్తూ కౌంటర్‌ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.తదుపరి విచారణను అక్టోబర్‌ 9వ తేదీకి వాయిదా వేసింది. అయితే, 'ఓజీ' బృందం తరఫు న్యాయవాది వాదనలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. "ఫైవ్‌స్టార్‌ హోటల్‌లో కాఫీ రూ.500 ఉంటుంది. దిల్జీత్‌ షో టికెట్‌ ధర వేలల్లో ఉంటుంది. ఆ ధరపై నిర్ణయం నిర్వాహకులదే. సిని మా టికెట్‌ ధరలను ప్రభుత్వం రెగ్యులేట్‌ చేస్తుంది

# గేమ్‌ ఆడుకుంటే..



శ్రద్ధా శ్రీనాథ్‌, సంతోష్‌, ప్రతాప్‌ ముఖ్యపాత్రల్లో వస్తున్న తమిళ థ్రిల్లర్‌ 'ది గేమ్‌: యూ నెవర్‌ ప్లే అలోన్‌'. రాజేశ్‌ ఎం సెల్వ దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్‌ను దీప్తి గోవిందరాజన్‌ రచన చేశారు. శ్రద్ధా శ్రీనాథ్‌ ఓటీటీలోకి అడుగుపెడుతున్న సిరీస్‌ కావటంతో అందరిలో ఆసక్తి నెలకొంది. నెట్‌ఫ్లిక్‌ వేదికగా అక్టోబర్‌ 2 నుంచి స్ట్రీమింగ్‌ కానున్న ఈ సిరీస్‌ ట్రైలర్‌ గురువారం విడుదలైంది. ఈ సందర్భంగా శ్రద్ధా శ్రీనాథ్‌ మాట్లాడుతూ.. "స్వతంత్ర మహిళగా, అదే సమయంలో గేమింగ్‌ డెవ లపర్‌గా ఉన్న పాత్రలోకి అడుగుపెట్టడం థ్రిల్లింగ్‌గా, సవాలుగా అనిపించింది. ఆమె సృష్టించిన ప్రపంచమే తనకు వ్యతిరేకంగా మారి, భయంకర వాస్తవంగా మారే అంశాలు థ్రిల్లర్‌గా అనిపిస్తాయి" అని తెలిపింది.